# అద్దం

## మంత్రాజి మహేశ్వర్

కళ్యాణి అద్దం ముందు నిలబడివుంది పదేపదే తన రూపాన్ని చూసుకుంటోంది

కళ్ళక్రింద నల్లటి చారలు -

తలపైన తెల్లబడుతున్న వెంట్రుకలు -

బిగువు తగ్గిన శరీరం -

నలభై ఏళ్ళ వయసును గుర్తుకుతెస్తున్నాయి గతంలోకి మనసు పరుగుతీసింది

అప్పుడు తన వయసు ఇరవైలోపే

కాలేజీలో కళ్యాణిని మెచ్చుకునేవాళ్ళు ఎంతమందో! ఏ డ్రస్సు వేసుకుంటే ఆ డ్రస్సు తనకి బాగా నప్పిందని, డ్రస్‌కే అందం వచ్చిందని చాలా మోడ్రన్‌గా వుందని ఎన్నిశాగడ్తలు -

బ్యూటీ కంటెస్ట్‌లో కూడా ఒకసారి బహుమతి వచ్చింది ఇంట్లోవాళ్ళు వద్దంటే ప్రక్కింటి నిర్మలా ఆంటీయే పట్టుబట్టి పాల్గొనేలా చేసింది

సినిమాల్లో ప్రయత్నించమని ఎందరనలేదు ?

తనే అంత చొరవ చూపించలేదెందుకో

వయసు మనిషిలోను, మనిషి ఆలోచనల్లోనూ ఎన్ని మార్పులు తెస్తుంది

యవ్వనం దాటుతున్నప్పుడు బాధ్యతలు ముసరినప్పుడు నీ వయసు యిది అని గుర్తు చేయడానికా -

చేతిలో - కూతురు దీప ఈమధ్యే కుట్టించుకున్న మోడ్రన్ డ్రస్ దానిని తనకు దగ్గరగా పెట్టుకుని ఆ నిలువుటద్దంలో పదేపదే చూసుకుంటోంది

ఆ డ్రస్‌ని దగ్గరపెట్టుకున్నప్పుడు పెదాలపై చిర్నవ్వు

'ఎలావుందిప్పుడు?' అని అద్దాన్నే కళ్ళతో ప్రశ్నించింది

'ఎలావున్నావో నిన్ను నీ కే చూపిస్తున్నానుకదా ఇంకా వేరే ఏం చెప్పను? ఎలా చెప్పను?' అని తెల్లముఖంవేసి నిలబడినట్టుంది అద్దం

ఆ అద్దం సరిగ్గా యిరవై సంవత్సరాల క్రితం పెళ్ళిలో వచ్చిన ప్రెజెంటేషను

అప్పట్నుంచీ అది అలాగే ఒఫిగ్గా నిలబడేవుంది దానికి ప్రత్యేకంగా చేస్తున్న సంరక్షణా ఏం లేదు, రోజూ శుభ్రంగా తుడవటం తప్ప

ఆ అద్దానికి వయసు పెరిగింది తప్ప ఏ మార్పూలేదు తన కర్తవ్యం తను నిర్వహిస్తోంది

రేపు ఆయనకి ప్రమోషన్‌మీద ట్రాన్స్‌ఫర్ అయినప్పుడు జాగ్రత్తగా దానిని పట్టుకెళ్ళాలి

తనకి ఆ అద్దంతో ఎంతటి అనుబంధమో అంతే కాదు చిన్నప్పట్నుంచీ తనకి అద్దమంటే ఎందుకో చాలా యిష్టం

దీప డ్రస్సు చేతుల్లో అలాగేవుండగానే - మమ్మీ అంటూ లోపలికొచ్చింది హుషారుగా దీప మమ్మీని చూసి ఒకటే నవ్వు

ఏమిటి మమ్మీ కొంపదీసి వేసుకుంటావా- అని దీప తకీమని అడిగేసరికి కళ్యాణికి ఎక్కడలేని కోపం వచ్చింది

ముఖం బాగా ఎర్రబడిందికూడా

ఏం ఎందుకు వేసుకోకూడదు? ఏమైందని నాకు? ఇవి పనికిరావా? వయసు మీరిపోయిందా? అని అనలేదు కానీ అనాలనుకుంది

ఏమిటి మమ్మీ అలా డల్‌గా అయిపోయావు? అంది దీప

అహా ఏం లేదు - ఈ రంగు నాకు నప్పుతుందో లేదో చూస్తున్నాను అంది తడబాటుతో

అంతేకదా వేసేసుకుంటావనుకున్నాను

అవును మమ్మీ మా కాలేజీ స్టూడెంట్స్ అంతా పిక్‌నిక్‌కి అరకు వెడుతున్నారు మరి నేనుకూడా వెడతాను ప్లీజ్!

అలాగే నాన్నగారికి కూడా చెప్పాలికదా

నీ పర్మిషనుంటే చాలు మమ్మీ! డాడీని ఒప్పించటం ఎంతసేపు!

పరుగులాంటి నడకతో హుషారుగా హమ్మింగ్ చేసుకుంటూ వెళ్ళిపోయింది దీప

ఇరవై ఏళ్ళ దీపను చూసి ఆమెకు తనే తల్లి అన్న గర్వంతోబాటు ఆమెకంటే తనకు ఇరవై ఏళ్ళు ఎక్కువే - అన్న బాధ కూడా గుండెలో ఓ మూల లేకపోలేదు

ఎవరో పిలిస్తే పార్టీకి వెళ్ళారు కళ్యాణి, ఆమె భర్త మోహనరావు

కళ్యాణి ధోరణి వింతగా అనిపించింది చూడగానే మోహనరావుకి

హెయిర్‌స్టైల్ వేసుకున్న డ్రస్ పెదవులకు లిప్‌స్టిక్ అందంగానే కనిపించింది మోహనరావుకి

జోక్ చేద్దామనుకున్నాడు బయలుదేరేటప్పుడే మూడ్ పాడుచేసినట్టవుతుందని ఊరుకున్నాడు

ఏం కామెంట్ చేయలేదు

మోహనరావు మౌనం కళ్యాణికి బాధ కలిగించింది

తనూ మాట్లాడలేదు

ఇద్దరూ ఆటోలో 'సీ - వ్యూ' హొటల్‌ముందు దిగారు

లోపలికి నడిచారిద్దరూ -

భాగ్యశ్రీగారు ఎంతో హాపీగా రిసీవ్‌చేసుకున్నారు ఆడవాళ్ళంతా ఒకచోట వున్నారు కూల్‌డ్రింక్స్ సిప్‌చేస్తూ కబుర్లు చెప్పుకుంటున్నారు

కళ్యాణి చుట్టూ చాలామంది ఆడవాళ్ళు చేరారు

ఒకరు మెడలో హారాన్ని -

మరొకరు వేసుకున్న డ్రస్‌ని రకరకాలుగా పొగుడుతున్నారు

మరికొందరు కళ్యాణి అందానికి అసూయపడుతున్నట్టనిపించింది

కళ్యాణికి ఆనందంగానేవుంది

ఐబ్రోస్‌ని పైకి చేస్తూ -

పదేపదే నవ్వుతూ ఆ ధోరణి ఆ పద్ధతి అంతా వింతగా, క్రొత్తగా అనిపించింది దూరం నుంచే గమనిస్తున్న మోహనరావుకి

కళ్యాణిలో ఏదో తాపత్రయం - అందరిలోనూ తనే చిన్న అన్నట్టుగానేమో

పార్టీ అయ్యాక యింటికొచ్చేశారు

అద్దం ముందుకొచ్చి చూసుకుంది ఓసారి వెళ్ళేటప్పుడున్నంత ఉత్సాహం యిప్పుడులేదు నుదుటిమీద పట్టిన చమటబిందువులు గాలికి కాస్త రేగిన ముంగురులు

ఆ - కళ్యాణికి ఈ కళ్యాణికి వున్న తేడా ఆ అద్దానికి బాగా తెలుసు అంతకంటే బాగా మోహనరావుకి తెలుసు

పడుకునే టైం వరకూ ఏ కామెంటూ చేయలేదు మోహనరావు

కళ్యాణికూడా ఏం మాట్లాడలేదు

ఇద్దరిమధ్యా కాసేపు మౌనం రాజ్యమేలింది

ఆ తరువాత మోహనరావు - కళ్యాణీ ఏమిటి ఈవేళ ఎప్పుడూలేనిది క్రొత్తగా తయారయ్యావు?

ఏం బాగులేదా?

బాగులేదనికాదు ఉన్నట్టుండి మార్పు చూస్తేనూ!

మార్పు యిష్టంలేదా

ఎందుకంత కోపంగావున్నావు అసలు

నేను అంతలా డ్రస్ చేసుకున్నాను ఒక్కముక్కైనా అన్నారా? బావులేదు అన్నా సంతోషంగానే వుండేది నాకు


సరదాలకే దసరా ఆటపట్టు
ఆప్కో పట్టు చీరల్లోనే అది
కన్పట్టు
పండుగ వేడుకలన్నీ –
నేతపనివారల అపూర్వ విజయ
పరంపరల ఆప్కో చీరలలో
ప్రతిఫలింప జేయండి !
ఆప్కో
చేనేతలు
సంబరాల
దసరా కానుక
20




**ఆర్ కాశీబుగ్గ**

★ చదువుకున్న కోడలు అత్తను సుఖపెట్టగలదా?

● చదువుకోని కోడలు కంటే - ఎక్కువ సుఖపెట్ట కలదని నా నమ్మకం చదువు కాస్త ఇంగితాన్నిస్తుంది కనుక - తనకు తల్లితండ్రులు వున్నట్టే తన భర్తకీ వుంటారని - ఆలోచించి ప్రవర్తిస్తుంది కాదంటారా?

★ రాముని అడుగు జాడలో సీత నడిచింది ఇప్పుడు భర్తల అడుగుజాడల్లో భార్యలు నడుస్తున్నారా?

● నడిస్తే భర్తలకే నష్టం!

**ఆర్ ఎస్ ఖుర్దారోడ్**

★ అన్ని అందచందాలు వున్న ఆంధ్రపత్రికకి ఒక్కటే లోటు కలం స్నేహం ఒక్కటే ప్రచురించడంలేదు మీరేమంటారు?

● ఎందుకా కొరివితో తల గోక్కోవడం అని వూరుకొని ఉంటారు!

**ఆర్. ఎన్ ఆర్ గుంతకల్**

★ దెయ్యాలు, భూతాలు సెక్సు హింస భీబత్స భయానక రసాలని కలబోసి పాఠకులకు ఉద్రూత లూపే ఓ మంచి నవల రాయకూడదూ? మీకు చేత కాదు వ్రాయడం ఛాలెంజి

● ఇలాంటి చచ్చు ఛాలెంజిలకి కత్తి దూయడానికి నేనేం ఆటవిక మనస్తత్వం కలదాన్నా?! నాకలాంటి 'ఉద్రూత' ఊగించే 'మంచి నవల' రాయడం చేత కాదు సరికదా - చదవడం కూడా భయం

**ఎస్ వి ఆర్ జువారినగర్, గోవా**

★ ఇప్పుడు వస్తున్న కొత్త కోడళ్ళని అత్తలు ఎన్నో విధాల బాధలు పెడుతున్నారు చివరికి వారి ప్రాణాలు పోడానికి కారణం అవుతున్నారు మరి ఈ అత్తలూ ఒకప్పటి కోడళ్లే కదా? మరిచి పోయారా?

● మరిచి పోయి మనసు మడతల్లో పడిపోయిన తాను పడ్డ బాధలు వేదన- కొత్త కోడల్ని చూడగానే తలెత్తుతాయి కాబోలు- అయినా- ఇద్దరూ తొలి దగ్గర నుంచి ఓ అర్థవంతమైన వర్కింగ్ రిలేషన్ షిప్ ఏర్పాటు చేసుకుంటే- స్నేహం మిగులు తుందని నా నమ్మకం కొత్త కోడలు తన హక్కులు లాక్కుందుకు వచ్చిందనుకోక తన బరువు పంచుకుందు కొచ్చిన సహజీవి అనుకుంటే పోదా

**జి వి ఆర్ సికింద్రాబాదు**

★ సాంఘికాభ్యుదయం కోసం పాటు' పడుతున్నాం అనే సంఘ సేవకులని చూస్తే నాకు మంట కామెంట్

● మీలాంటి వాళ్ళు ఎక్కువే! అందుకే అది కుంటినడకలు నడుస్తోంది అందరి మంచి గురించి ఆలోచించడం చేతకానివాళ్ళు అనే మాట యిది అంతే

**ఎం ఎస్ ఎన్ అన్నవరం**

★ మీరు ఇప్పటి కొచ్చి నవలలేనా ఏవన్నా కథలు రాశారా?

● దారుణం? చే ర గారూ! యీయన్ని చూశారా ఎలా అడుగు తున్నారో?! మీ రెంతసేపూ మాట పుట్టుక గురించి ఛాందసుల మూర్ఖత్వం గురించేనా రాయడం? మంచి కథల గురించి నేటి పాఠకులకు చెప్పరేం!!

★ ఒక రచయితగా మారడానికి మనిషికి ఏం కావాలి?

● తన వూహలని కాగితంపై ఎక్కించగల బాషా పరిజ్ఞానం ఆ వూహల్లో కాగితానికి ఎక్క తగినవేవి అని నిర్ణయించుకో కల్గిన ఇంగితజ్ఞానం వుంటే చాలు

★ డబ్బున్నవాడే ఇంకా అభివృద్ధిలోకి వస్తున్నాడు లేనివాడు ఇంకా అధఃపాతాళానికి దిగజారి పోతున్నాడు ఇదేం న్యాయం?

● ఇది లోక నీతి డబ్బు డబ్బుని పెంచుతుంది కాని పేదరికం కూడా పేదరికాన్నే పెంచుతుంది అదే బాధ

★ నేడు అనేక మంది యువతీ యువకులు ప్రేమ వ్యవహారాల్లో పడి భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారు ఇది బాధాకరమైన విషయం కదా?

● ప్రేమ వ్యవహారం అయితే బాధ పడవలసిందే!

★ తమ రచనల్లో ఆదర్శాలని వల్లె వేసే రచయితలు నిజ జీవితంలో కూడా ఆదర్శవంతంగా వుండాలా?

● ఉండాలని నేను నమ్ముతాను కాని నే రాసింది నమ్ము, నన్ను నమ్మకు అనే వాదన నేడు ఎక్కువైంది ఇది ఆరోగ్యకరమైన లక్షణం అని నేను అనుకోను

**డి జె ఆర్ హైదరాబాదు**

★ గురుదక్షిణ ఎప్పుడు సినిమాగా వస్తుంది?

● అది మీరు శ్రీ మోహన్‌బాబుగారిని కదా- అడగాలి!!

**ఎస్ సి హెచ్ కె కోటబొమ్మాళి**

★ సమాజంలో మంచి చేద్దామనుకుంటే అన్నీ అడ్డంకులే ఎప్పుడు తొలగుతాయో మీ వూహ వివరించ కలరా?

● అడ్డంకులు తొలగించుకుంటూ మంచి చేయడమే గాని అవి తొలగిపోయాక చేద్దామని ఏ కార్యశూరులూ అనుకోరు


★ పత్రికలో వేసే మీ ఫొటో కీ మీ నిజ ప్రతికి తేడా వుంటుందా?

● , స్వామీ- బొమ్మకీ ఫొటోకీ తేడా తెలియదా! అమాయకులా మీరు?! అది చిత్రకారుడి కుంచె, వేసిన బొమ్మ నా ఫొటో అలా వుండదు!!

**టి డి సి హెచ్ కె బాపట్ల**

★ దేవాలయానికి వెళ్ళినంత మాత్రాన పుణ్యం వస్తుందను కోవడం పొరపాటు కదూ! ఖచ్చితంగా వెళ్ళాలని శాసించాలనడం నాకు నచ్చ లేదు

● శుభం అందుకే హిందూగా వుండవలసిన హిందువుల సమైక్యత ఇసుక తక్కెడగా తయారైందని నా నమ్మకం మంచికేనా చెడుకేనా అందరూ ఒకచోట ఒక సారేనా కలుసుకోవడం జరగాలన్న దానికి గాని కొబ్బరికాయ కొట్టి పుణ్యం మూట కట్టుకు పోడానికి కాదు క్రైస్తవులను చూడండి ఆదివారం కోలాహలంగా అంతా కలుసుకుని- వూహలు కలబోసు కుంటారు ముస్లిములను చూడండి మనం ఎందుకు నేర్చుకో కూడదు?



# భర్తలను హింసించే భార్యలు

పవిత్ర బారతావనిలో సతీ అనసూయ సతీ సక్కుబాయి వంటి పతివ్రతా శిరోమణులు విలసిల్లిన గడ్డపై బర్తలను హింసించే బార్యలా? వింతకాదూ ? అని మీ రనుకోవచ్చు దేశమేధైనా కాలమేధైనా అప్పుడూ ఇప్పుడూ కూడ బార్యలను హింసించే బర్తలున్నట్టే బర్తలను హింసించే బార్యలూ వున్నారు మనమద్య కాకపోతే సంఖ్యాబేదం ఎక్కువగా వుంటుందనుకోండి ఇంకో రహస్యం ఏమంటే కన్నీళ్ళు బగవంతుడు స్త్రీల కిచ్చిన చిరుకానుక స్త్రీని పురుషుడు బాదిస్తే మేమున్నాం నీ నేస్తాల మంటూ సెలయేళ్ళలా ఉబికొస్తాయి కన్నీళ్ళు అదిచూసిన ఎదుటివారి గుండె చెరువై ఆ మగమహారాజెంత దుర్మార్గుడో అని సవాలక్ష శాపాలు పెడతారు ఒకవేళ పురుషుడే ఆ పరిస్థితుల్లో వున్నాడనుకోండి! బార్య ఎంతగా వేదిస్తున్నా బయటకు చెప్పుకోలేడు ఎన్నడైనా ఆ బాదను బరించలేక అతను కన్నీరు పెడితే అతన్నో అసమర్ధుడిగా జమకడుతుందీ సమాజం స్త్రీకి వరప్రసాదమైన కన్నీళ్ళు పురుషులకో శాపంగా పరిణమించాయి


అసలు హింస అంటే ఏమిటి? తిడితేనే హింసా? అంతకుమించిన హింస మాటలతో మనిషి మనసును గాయపరచడం తెలివైన స్త్రీ ఆ అయుదాన్నే వుపయోగిస్తుంది అనుమానం అసూయ స్త్రీకి తోబుట్టువులు బయట ప్రపంచంలో తిరిగే పురుషుడికి ఎన్నోరకాల స్త్రీలతో తరచూ మెలగాల్సిన అవసరం ఏర్పడుతుంది అనుమానం నిండిన స్త్రీ అడుగడుగునా అతని చర్యలపై నిఘా వేసి పరాయి స్త్రీతో మాట్లాడితే చాలు లేనిపోని అబాండాలువేసి సాదిస్తుంది నిజంగా అతనెంత మంచివాడైనా పురుషులంతా ఒకటేనంటూ రాద్ధాంతం చేస్తుంది ఇటు బార్యను నమ్మించలేక అటు ఎదుటివారితో చెప్పుకోలేక నలిగి పోతుంటాడా పతిదేవుడు

నేటి సమాజంలో పుస్తకాలూ సినిమాలూ కూడ విజ్ఞానాన్ని పెంచాల్సింది పోయి పెడత్రోవను పట్టిస్తాయనడంలో సందేహంలేదు ఏ పుస్తకంచూసినా ఏ సినిమాచూసినా బర్త బార్యను అపురూపంగా చూసుకోవడం కూర్చోబెట్టి సపర్యలు చేయడం ప్రేమే జీవితమంటూ ప్రేమ డైలాగులు వల్లించడం వంటి అసహజమైన వాస్తవదూరమైన వాటిని ఎక్కువగా పొందుపరుస్తున్నారు ఇవన్నీ నిజ జీవితానికి సరి పోల్చుకుంటూ తమ బర్తలు తమనలా చూసుకొనడంలేదని అంటే వారికి తమపై ప్రేమ లేనట్లేననీ సూటిపోటి మాటలతో వేదిస్తుంటారు అంతేకాని జీవితాన్ని జీవితంగా చూడగలిగేటంతటి



సహృదయం చాల తక్కువమందిలో చూడగలుగుతున్నాం

స్త్రీ తన తల్లిదండ్రుల్ని అన్నదమ్ముల్ని విడచివచ్చినట్లే పురుషుడు కూడ తన వాళ్ళందరికంటే వున్నతస్థానాన్ని తనకిచ్చి ఆదరిస్తున్నాడని ఆలోచించరు తన పుట్టింటివాళ్ళను ప్రేమాబిమానాలతో ముంచేస్తూ బర్త తరపు బందువులను దూరంగా వుంచుతారు




చాలమంది స్త్రీలు పాపం! బార్యను ఒప్పించలేక తనవారిని మెప్పించలేక అతని పరిస్థితి అడకత్తెరలోని పోకచెక్క చందమౌతుంది

ఇక నగలూ చీరలూ అంటూ తాహతుకు మించిన ఆశలకుపోయి బుద్ధిగా వున్న మగాణ్ని వేదించడం మొదలుపెడుతుంది ఆ బాధ బరించలేక ఆ కన్నీటికి కరిగి గడ్డికరచి పట్టుబడితే ఎంత అవమానం? స్త్రీ యింట్లో కూర్చుని ఆ సంపదను ఐశ్వర్యాన్ని చూసుకొని మురిసి పోవచ్చు కాని సమాజంలో యిరవై నాలుగ్గంటలూ తిరిగే మగవాడు ఈ అవమానానికి తలెత్తుకు తిరగలేక ఎంతగా కుమిలి మానసికక్షోబ ననుబవిస్తాడో ఆలోచించండి? అలా కాకుండా మీరు మీ పరువు మీ ప్రతిష్ట నాకు ముఖ్యం నాకోసం పిల్లలకోసం అడ్డదారులు తొక్కొద్దు నిజాయితీగా నడవండని ఎందరు చెప్పగలరు? అనుబవించేది ఒకరు! అల్లరిపాలయ్యేది వేరొకరు! బార్యెప్పుడూ బర్తకు తోడూనీడై సహకరించగలగాలికాని అతని మెడకో గుదిబండ కారాదు చల్లనిమాట చక్కని ప్రేమతో ఆత్మీయతతో బందించాలని చూడాలికానీ బెదిరించి సాదించాలనుకోవడం అవివేకం డబ్బే ప్రదానమనుకుంటూ బర్తను పీడించి తప్పుద్రోవపట్టించే స్త్రీలే ఈ సమాజానికి నిజమైన చీడపురుగులు

పాశ్చాత్య నాకరితా వ్యామోహం పుణ్యమా అంటూ ఆడం[illegible]రాలక్కూడ ఆర్ధికస్వామత తక్కువై స్త్రీ పురుషులిరువురూ కుటుంబ బారాన్ని పంచుకోవలసి వస్తుంది స్త్రీ ఎన్ని నేర్చినా, ఎంత చదివినా సుఖ సంసారం కోసం సుఖ జీవనంకోసం కాదూ? అటువంటప్పుడు ఎవరిది పైచేయి? అన్న పంతాలకు పోకుండా దాపరికాలు లేకుండా బార్యాబర్తలిరువురూ ఒకరికొకరై నిలిస్తే ఇల్లే స్వర్గసీమ అవుతుంది

దేశమేదయినా కాలమేదయినా స్త్రీకి కొన్ని కట్టుబాట్లు హద్దులూ వున్నాయి ఆ కట్టుబాట్లను దాటకుండా ఆ హద్దులను మీరకుండా నడచుకున్న స్త్రీ జీవితమేదన్యం అంతేకాని తానేదో అదికురాలినన్న అహంతో పదిమందిలో బర్తను చిన్నబరచి అవహేళనచేస్తే నష్టపోయేది స్త్రీయేకాదూ? మనసా వాచా కర్మణా బర్తను ప్రేమిస్తూ అతని మనసెరిగి మసలుకోవడం ఉత్తమగృహిణి లక్షణం కార్యేషు దాసీ కరణేషు మంత్రీ అన్న సూక్తి నాచరిస్తూ బర్తకు సహకరించే స్త్రీ జీవితమే దన్యం

శ్రీమతి స్వర్ణా సుధాకర్,
చిన్నచింతకుంట,
(మహబూబ్‌నగర్) □

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఈ కాలం పెళ్లిళ్లు
పంపిన వారి పేరు
పూర్తి చిరునామా
పిన్ కోడ్

## మహిళా పాఠకుల శీర్షిక!

# ఈకాలం పెళ్లిళ్లు

## కులాంతర వివాహాలు

పూర్వపు రోజుల్లో మనుష్యులు చేసే వృత్తిని బట్టి వారిని కొన్ని కులాలుగా విభజించటం జరిగింది అల్లా ఏర్పడిన కులాలు తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ, తమ బిడ్డలకూ తమ వృత్తిలోనే తర్ఫీదునిచ్చి, వారి బ్రతుకు తెరువు కోసం తాము చేసే పనిలో ప్రవేశ పెట్టేవారు ఏకులానికి చెందిన వారు ఆయా వృత్తి ధర్మాలను పాటిస్తూ సాటి కులం వారితోనే తమ బిడ్డలకు వివాహాలు జరిపించేవారు అలా ఆరోజుల్లో కుల వ్యవస్థ బలపడింది

కాలం ముందుకు కదులుతూ ఎన్నెన్నో మార్పులను ప్రవేశ పెట్టింది సమాజంలో, మనుష్యుల్లో మారిన కాలంతో పాటు మనుష్యుల మనస్సులు కూడా వికసించాయి ఈనాడు చాలామంది తమకులపు వృత్తులను వదిలేసి చదువుల్లో ప్రవేశిస్తున్నారు ప్రతీ కులం వారు ఈనాడు పెద్ద చదువులు చదివి పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు ఎదుటివారి కట్టు బొట్టు, వేస్త్రధారణ, భాష నడతను బట్టి వారి కులమేమిటో గ్రహించలేని స్థితిలోకి మారింది నేటి అధునిక సమాజం

చదువుకునే రోజుల్లో, ఉద్యోగం చేసే సమయంలో యువతీ యువకులు ఒకరినొకరు తటస్థపడటం, ఒకే చోట వారు కలసి గడపటం జరుగుతుంది ఆ సమయంలో వారి మధ్య ఏర్పడిన పరిచయం కాస్త ముందుకు సాగి స్నేహం ఏర్పడుతుంది స్నేహంగా ఉన్న ప్రతి యువతీ యువకులు ప్రేమికులు కాలేరు ఎదుటి వారి గుణగణాలతో, అత్మ సౌందర్యానికో, రూపానికో, సంస్కారానికో, స్వభావానికో నడతకో ఆకర్షింప బడి వారికి మనస్సర్పించటం జరుగుతుంది ఆ సమయంలో యువతీ యువకులకు ఎదుటి వారి కులంతో పరిచయ ముండదు వారి వ్యక్తిత్వాన్ని గౌరవించి, వారితో సాహచర్యాన్ని కోరుకుంటారు కులం తెలిసిన తర్వాత కూడా యువతీ యువకుల ప్రేమలో మనస్సులో, నిర్ణయంలో మార్పురాదు వారు పెళ్ళి చేసుకోటానికే సిద్ధపడతారు అయితే, పెద్దల వైపు నుంచి మాత్రం ఈ వివాహానికి వ్యతిరేకత అడ్డంకి ఎదురౌతుంది


ఈ కులాంతర వివాహాలన్నవి పెద్దల ఇష్టానికి వ్యతిరేకంగానే జరుగుతాయి తమకులం వారితో కాక ఇతర కులాల వారితో సంబంధాలు కలుపు కోటానికి పెద్దలు ఇష్టపడరు కులాంతర వివాహాలన్నవి సాధారణంగా ప్రేమ వివాహాలేనని చెప్పవచ్చు ఇద్దరు యువతీ యువకులు కులాల తేడాలను త్రోసిపుచ్చి ప్రేమ వివాహం చేసుకున్నట్లయితే, వారికి ఆతర్వాత ఎన్నో సమస్యలు ఎదురవుతాయి ఆ దంపతులకు తమ వైపు పెద్దలనుంచి కానీ, బంధువుల నుంచి కానీ ఎటువంటి ఆదరణ లభించకపోగా వారిని వెలివేసినట్లు దూరం చేసేస్తారు ఎన్నో ఆదర్శాలను వల్లించే ఈ సమాజం కులాంతర వివాహం చేసుకున్న వారిని మానసిక అశాంతికి గురి చేస్తుంది ఒంటరి తనానికి గురయిన ఆదంపతులు గుండె ధైర్యాన్ని ఖీడకుండా, ఒకే మాట మీద ముందుకు సాగితే ఈ సంఘం ఇక వారిని పట్టించుకోవటం మానేస్తుంది ఒకరిపట్ల మరొకరికి ఏర్పడిన నమ్మకాన్ని మాత్రం వారిద్దరూ ఎన్నడూ జార విడుచుకోకుండా కాపాడుకోవాలి కులం మంట కలిపారన్న ఆగ్రహంతో తల్లితండ్రులు తమ బిడ్డలను తాత్కాలికంగా దూరం చేసుకుంటారే కానీ శాశ్వతంగా మాత్రం కాదు

పెద్దలవల్ల సంఘం వల్ల ఏర్పడిన సమస్యలను అలుమగలిద్దరూ కలసి పరిష్కరించుకోగలరు కానీ కులాంతర వివాహం వల్ల వారిద్దరి మధ్యా అభిప్రాయ బేధాలు, మనస్పర్థలు, సమస్యలు ఏర్పడవచ్చు ఆ అలుమగల్లో ఒకరు శాకాహారి అయినట్లయితే ఆహార విషయంలోనే వారిద్దరి మధ్యా సమస్య ఏర్పడవచ్చు వారిద్దరి పద్ధతుల్లో, ఆచారాల్లో, పనుల్లో ఉన్న వ్యత్యాసాలు వారి సహజీవనంలో కొట్టవచ్చినట్లు కనిపిస్తాయి ఆ తేడాలను గుర్తించి ఇద్దరూ సర్దుకు పోతే ఏ చిక్కూ ఉండదు లేకుంటే, వారిమధ్య ఏర్పడే కలతలు చిలికి చిలికి గాలివానగా మారి వారి దాంపత్యం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది కులాంతర వివాహం చేసుకున్న యువతీ యువకులు తమ పద్ధతులను కొన్ని విడనాడ వలసి ఉంటుంది అల్లాగే, అవతలివారి పద్ధతులను కొన్నింటిని ఆచరించవలసి ఉంటుంది సర్దుకు పోయే మనస్తత్వం ఇద్దరిలోనూ ఉండాలి

కులాంతర వివాహం చేసుకున్న దంపతులు అర్జన పరులు కాకపోతే వారికి భయంకర మయిన ఆర్థిక సమస్య ఏర్పడుతుంది తమను తాము పోషించుకునే స్థితిలో ఉన్నప్పుడే యువతీ యువకులు స్వతంత్రంగా వివాహం చెసుకోవచ్చు లేకపోతే వారిని ఆసమయంలో ఎవరూ ఆదుకోక పోగా ఎగతాళులతో, తీవ్రమయిన మాటలతో వారిని చిత్రహింసకు గురిచేస్తారు కొన్నాళ్ళకు పెద్దవాళ్ళను దూరం చేసుకుని ఈ కులాంతర వివాహం చేసుకుని తాము తప్పు చేశామన్న పశ్చాత్తాపంతో తాము కోరి వివాహమాడిన వ్యక్తిని తమ మాటలతో మానసికంగా గాయపరుస్తారు పెద్దలను ఎదిరించి, కులాంతర వివాహం చేసుకున్న ఆలు మగల మధ్య మనస్పర్థలు ఏర్పడి వారు విడిపోయే స్థితికి వచ్చినట్లయితే, వారిని రాజీ చేయటానికి ఇరువైపు పెద్దలూ ముందుకురారు కులాంతర వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న అమ్మాయికీ అబ్బాయికీ ఒకరి పట్ల మరొకరికి గాఢానురాగం సదవగాహన సమాజంలో కంనుంచి ఎదురయ్యే ఆటు పోట్లను తట్టుకునే ఆత్మ విశ్వాసం పెద్దలను దూరం చేసుకున్న తను కోరుకుని పెండ్లాడిన వ్యక్తితో శాశ్వతంగా కలిసి ఉండగలమన్న మనోనిబ్బరం, ఆ వివాహం చేసుకున్నందు వల్ల తమకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునే ఓర్మి చాకచక్యం అనూతన దంపతుల మధ్య ఉండాలి అప్పుడే ఆ ఆదర్శ దాంపత్యం కలకాలం నిలుస్తుంది అల్లా జరిగిననాడు కులాల తేడాలను సడలించాలన్న పట్టుదల యువతలో పెంపొందుతుంది

ఈ కులాల తేడాలన్నవి మనుష్యులు కల్పించుకున్నవి ఈ కులాలన్నవి మనుష్యుల మధ్య ఎక్కువ, తక్కువ అన్న బేధ భావాలను కలిగిస్తాయి భావి తరానికీ, దేశ ప్రగతికీ ఈ కులాల తారతమ్యాలు గొడ్డలి పెట్టవుతున్నాయి మానవులంతా ఒకటే నన్న ధ్యేయంతో ఐకమత్యంతో స్నేహ భావంతో కులాల తేడాలను తుడిచేస్తూ ప్రగతి పథం వైపు పయనించాలి పెద్దలు తమ బిడ్డల కులాంతర వివాహం నిర్ణయాన్ని హర్షించి తాము కూడా ప్రోత్సహిస్తూ ముందడుగు వేయాలి పెద్దలలో, సాంప్రదాయాల్లో మార్పు వచ్చినప్పుడు కానీ ఈ కులాల అంతరాలు సమసిపోవు

–కె నిర్మల, హైదరాబాద్



# చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి వైద్య సలహాలు

### ఏ వర్శ్శీశ్వరిరెడ్డి, తిరుపతి

ప్ర మా అమ్మగారు మోకాలు నొప్పి వాపుతో బాదపడుచున్నారు దీనికి తగిన మందేమో తెలుపండి

జ చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వారి బృహద్వాత చింతామణి 4 గ్రా మౌక్తికబస్మ 1 గ్రా త్రిఫలాచూర్ణం కలిపి 41 పొట్లాలు చేయండి తేనెతో వాడ వలయును ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి మహాయోగ రాజగుగ్గులు 20 గ్రా ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి నమిలి మింగి మంచినీరు త్రాగ వలయును వాతారితైలం పైకి రాసి వేడినీటితో కాపడం పెట్టవలయును 40 రోజులు సేవించి తరువాత చింతలూరికి లెటర్ రాయగలరు

### ఏ రంగారావు, ఒంగోలు

ప్ర నా వయస్సు 38 సం లు షుమారు రెండు సంవత్సరముల నుండి విపరీతమైన జిల వస్తున్నది గీరుట వలన శరీరం ఎఱ్ఱగా మారడం గీతలు పడడం వాయడం కొద్ది సేపటికి శరీరం మామూలుగా రావడం జరుగుచున్నది ఇంగ్లీషు మందుల వలన తాత్కాలికముగా తగ్గుట గాక మరలా వస్తున్నది పూర్తిగా తగ్గిపోవుటకు సలహా ఇవ్వ ప్రార్ధన పత్యం తెల్ప ప్రార్ధన

### పి భారతి, హైదరాబాదు

ప్ర మా వారికి గాస్ ట్రబుల్ ఉంది కడుపు ఉబ్బరంగా ఉండటం ఆకలేస్తే కడుపులో త్రిప్పటం అప్పుడప్పుడు కాళ్ళూ చేతులు లాగినట్లుండటం మీ సలహా ఇవ్వండి

జ చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వారి స్వర్ణ క్రవ్యాదిరసం 10 గ్రా పైత్యాంతకం 5 గ్రా కలిపి 40 మాత్రలు ఉదయం ఒక మాత్ర సాయంకాలం ఒకమాత్ర భోజనం తరువాత రెండు పూటలా వాడవలయును మంచినీటితో గానీ మజ్జిగతో గాని వాడవలెను పూర్ణచంద్రోదయం మాత్ర బోజనమునకు ముందుగా రెండు పూటలా నమిలి మ్రింగి పాలుగానీ మంచినీరుతో గానీ సేవించ వలయును

### శ్రీమతి ఎన్ చంద్రకళ, జైపూర్

ప్ర : నావయస్సు 25 సం లు నాలుగయిదు సంవత్సరాల క్రితం వరకు పుష్టిగా ఉండేదాన్ని ఈ మద్య బాగా సన్నగా అయిపోయాను ఆరోగ్యం బాగానే ఉంటోంది తిరిగి లావయే మార్గం చెప్పండి

జ చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వారి పూర్ణచంద్రోదయం 4 గ్రా కాంతాభ్రక సిందూరం 10 గ్రా త్రిఫలాచూర్ణం 41 పొట్లాలు వెన్నతోగాని పంచదారతో గాని ఉదయం ఒకటి సాయంత్రం ఒకటి వేసుకొన వలయును పాలు కూడ త్రాగ వలయును వేపుడు కూరలు వేడిచేయు కూరలు తగ్గించ వలెను పెరుగు మజ్జిగ పెసగడ గారెలు మినపసున్ని తినుచుండ వలెను నలభై రోజులు వాడిన తరువాత చింతలూరు ఆయుర్వేద ఫార్మసి తెలియ పరచ వలెను చ్యవన ప్రాశ్య కాల్షియం వాడవచ్చును □






# న్యాయమ్మును కోరుచున్న నారీమణులెవరు వీరు?

కడుపులోన ఆకలి కార్చిచ్చై దహిస్తోంది
నడవలేక చరణయుగం తడబడుతూ గమిస్తోంది
కనుపాపల తెరలపైన కొన ఊపిరి సొలసి ఉంది
తన జీవిత యానంలో పెనుచీకటి పొలసి ఉంది
చిరిగిన బట్టలతో, కడు చివికిన దేహంతో
ఇరుదెస పోలీసులతో నరుదెంచెడి వనిత ఎవరు?
అన్నం పెడతా రమ్మని, పిలిచె నొక్క తార్పుకత్తె
ఆమె లోన చేరగానే, అరుదెంచిరి పోలీసులు
పరిస్థితుల కారణాన, పతితయనే నేరమ్మును
భరిస్తున్న మందభాగ్య, కోరుతోంది న్యాయమ్మును.

★ ★ ★ ★ ★

ఒంటిమీద మంచి సెంటు ఉరికి ఉరికి పడుతోంది
కంటిలోన ఉత్సాహం కదం త్రొక్కి నటిస్తోంది
కోరిక గమి కోయిలయై కుహూ కుహూమని కూస్తోంది
మారుతి డీలక్సు నెక్కి మగువ మలసి వస్తోంది
అన్నుగొలుపు బట్టలతో, కడు నున్నని దేహంతో
అడ్వకేటు యుగ్మంతో నరుదెంచెడి అతివ ఎవరు?
ఇప్పుడున్న భర్తతోడ, సంసారం ఏమాత్రం
ఇష్టపడక డైవోర్సును కోరుతున్న నారి ఈమె
నిదుర, భర్త గురక వెట్ట తనకు నిదుర రాదటంచు
నిద్రపోతు పతి వద్దని న్యాయమ్మును కోరుతోంది.

/- కనమలూరు వెంకటశివయ్య

## డి. ఎస్. పి. విజయ్

అబ్బ! అన్నదామె బరువుగా

ఆమెను గుండెల మీదికి లాక్కుని వెనక్కి తిరిగి పడుకున్నాడతను

దాహంగా ఉంది అన్నది సౌందర్య మత్తుగా

ఆమె నలాగే ఉంచుకుని మంచం పక్కన టీపాయ్ మీద గాజు గ్లాసులో మూత పెట్టి వుంచిన నీళ్ళనామె కందించాడు శ్రీదర్

అతని నాల్లుక ఆమె ఒంటిని రుచి చూస్తున్నట్లుగా తాకుతుంటే ఉక్కిరిబిక్కిరవుతోంది సౌందర్య

ఏమాత్రం తొందరపాటును ప్రదర్శించకుండా అతనిస్తున్న తడి ముద్దులు ఒక్కో స్పందనకూ స్పందనకూ మద్య గ్యాప్ ఇస్తూ ఆ అనుభూతి అలా నిలిచిపోవటానికి దోహదం చేస్తున్నాయి

తల దిమ్మగా మత్తుగా ఉంది. కూరుకు పోతున్న రెప్పల్ని బలవంతాన ఎత్తుతూ అన్నదామె

అలాగే ఉంటుంది మొదటిసారి గదా లాలనగా అన్నాడతను

?

?

అతను లేచి బట్టలు సరి చేసుకుని సిగరెట్ ప్యాకెట్ అందుకుని ఆమెవేపు చూశాడు

గాఢ నిద్రలో మునిగి ఉందామె. మళ్ళీవెళ్ళి అతనామె పక్కన పడుకున్నాడు

ఎంత సేపటికో కళ్ళు విప్పి టైమెంత? అన్నది సౌందర్య

నాలుగు

ఓహ్! ఇంతసేపు నిద్ర పోయానా! లేపగూడదూ? లేవబోతూ సిగ్గుతో ఆగిపోయిందామె

అతను నవ్వి చీర అందించాడు

నువ్వు లేస్తావేమో అన్నం తిందామని చూస్తే ఎంతకీ లేవకపోతివి అన్నం పళ్ళెం మీద గాజు ప్లేట్లు తొలగించి టీపాయ్ మంచం దగ్గరగా జరుపుతూ అన్నాడతను

మీరూ ఇప్పటిదాకా తినకుండా కూర్చున్నారా! నొచ్చుకున్నట్లుగా అన్నదామె

పర్లేదులే

ఇద్దరూ భోజనం ముగించాక మరోసారి అతని కోరిక చెల్లించి బయటపడేసరికి అయిదు దాటింది

ఆ రాత్రంతా కూడా మత్తుగా గాఢ నిద్రలో మునిగి పోయిందామె

తెల్లారి మామూలుగా ఆఫీసుకెళ్ళింది సౌందర్య

శ్రీదర్ కూడా మామూలుగానే ఉన్నాడు ఇద్దరూ ఒకరినొకరు అర్ధవంతంగా చూసుకుని కళ్ళతో నే నవ్వుకున్నారు

అతను తన స్వంతమయినట్లు అతని బాగోగులు, మంచిచెడ్డలు తనవే అయినట్లు అతని మీద పూర్వం కన్నా తనకు స్వతంత్రం పెరిగినట్లు ఇద్దరి మధ్యా ఎనలేని సాన్నిహిత్యం ఏర్పడ్డట్లు ఫీలవుతోంది సౌందర్య

అతనేమనుకుంటున్నాడో!

అదే అడిగితే సరిగ్గా నేనూ ఇలాంటి అనుభూతినే పొందుతున్నాను సుమా! ఎందుకనీ? అన్నాడు అమాయకంగా

అదంతే! అన్నదామె అరిందాలా

అతనికావిధంగా లొంగిపోయిందనే బాధ కలగటం లేదు సౌందర్యకు

పెళ్ళి కాకముందే తనకా అనుభవం కావాలని దాన్ని తను పదిలంగా దాచుకుంటాననీ అతనన్నాడు ఆ ఉద్రేకం అతనికి కలగటం సహజమే

నయం! తను మూర్ఖురాల్లా ప్రవర్తించి అతన్ని నొప్పించలేదు తనకు కలుగుతున్న లాంటి అనుభూతే అతనికీ కలుగుతోందిట!

పూర్వపు చిలిపితనం స్థానే ఒక రకమైన గాంభీర్యం చోటు చేసుకుందామెలో.

తను ఎమ్ డి భార్యననే హుందాతనమది (ఇంకావుంది)

చేసుకో సౌందర్యా ప్రతి సంవత్సరం ఈ రోజున సెలబ్రేట్ చేసుకుందాం మన మ్యారేజ్ యానివర్సరీ జరుపుకోవాల్సింది ఈ రోజే

అజంతా ఎంటర్‌ప్రయిజెస్ ముందు ఆగింది కారు

ఇదేమిటి? ఈ షాపు దగ్గరెందుకూ ఆగటం? సందేహంగా అన్నది సౌందర్య.

లోపల నువ్వే చూస్తావుగా నేనెందుకూ చెప్పటం? చూడగానే నన్ను పొగడ్తలతో ముంచెత్తి పారేస్తావు దిగు అంటూ షాపులోకి దారి తీశాడు శ్రీధర్

షాపతను నవ్వుతూ విష్ చేశాడు అతనికి శ్రీధర్‌తో బాగా చనువున్నట్టుంది

పుస్తకాల ర్యాక్ దగ్గరకెళ్ళి ఏదో స్విచ్ నొక్కగానే గోడకు ఒక ద్వారం ఏర్పడింది పై పొర పక్కకి జరిగింది తన దగ్గరున్న తాళం చెవితో తలుపు తెరిచాడు శ్రీధర్ ఆశ్చర్యంగా అతన్ననుసరించింది సౌందర్య

ఇవన్నీ ఇతనెలా ఏర్పాటు చేశాడు!? ఇక్కడికొచ్చిన ఈ కాస్త వ్యవధిలో నే వీళ్ళతో ఇంత క్లోజ్‌నెస్ ఈ రహస్యమైన గది ఇవన్నీ ఎలా ఏర్పడ్డాయి?

మొదట భయంగా అనిపించినా శ్రీధర్‌ని చూసి ధైర్యం తెచ్చుకుందామె

ఇతను తనక్కాబోయే భర్త తన బాధ్యత అతనిది ఆ గొడవలన్నీ అతనే చూసుకుంటాడు అనుకుందామె శ్రీధర్ చెప్పినట్టు నిజంగానే ఆ గది చాలా ప్రత్యేకంగా ఉంది

మబ్బురంగు గోడలు అదే కలర్ వాల్‌టు వాల్ కార్పెట్ మబ్బురంగు శాటిన్ దుప్పట్లు పరిచిన ఫోమ్ బెడ్స్ ఆ అలంకరణ నీలి మబ్బుల మధ్య అడుగుపెట్టిన అనుభూతిని కలిగిస్తోంది

ఎ సి ఆన్ చేశాడు శ్రీధర్ తేలికగా వస్తున్న లవండర్ వాసన ఆహ్లాదాన్ని కలిగిస్తోంది

స్నానం చేస్తావా? అన్నాడు శ్రీధర్ షర్ట్ చేతులు కొద్దిగాపైకి మడుస్తూ

చేసే వచ్చాను అన్నది సౌందర్య

భయమేస్తోందా?

ఊ!

ఎందుకూ?

ఏమో

మొదట అలాగే ఉంటుంది తరవాత క్రమక్రమంగా అదే తగ్గిపోతుంది

ఏయ్! మాట్లాడు

ఏం మాట్లాడను?

ఏదో ఒకటి హఠాత్తుగా అలా మూగబోయావెందుకూ?

ఇంకా కలగంటున్నట్లే ఉందా? ఆమెను సున్నితంగా చేతుల మీద లేపి బెడ్‌మీద పడుకోబెడుతూ నవ్వాడు శ్రీధర్

ఊఁ! ఉహూఁ! అంటూ నవ్వింది సౌందర్య

అయిదు నిముషాలు గడవక ముందే ఇద్దరికీ పేచీ వచ్చింది

నాకు సిగ్గు భయం అన్నదామె

సిగ్గు సరే దాని సంగతి నేను చూస్తాను గానీ భయం దేనికి? అన్నాడతను

బయటున్నతను కూడా అదే స్విచ్ నొక్కి లోపలికొస్తే!

అదా! మరీ ఇంత అమాయకురాలివేమిటి నువ్వు? స్విచ్ నొక్కితే గోడ పక్కకు జరుగుతుంది గానీ తలుపు రాదు చూడు లోపల బోల్టు వేశానుగా? పక్కకు తప్పుకుని లోపల వేసిన బోల్ట్‌ను చూపించాడు శ్రీధర్ నిజమే తను గమనించలేదు తలుపుకెక్కడా చిన్న సందు కూడా లేదు అనవసరంగా బయపడుతోంది తను ఇందాకట్నుంచి


లేచి అతని ఒడిలో మొహం దాచుకుని అతని నడుం చుట్టూ చేతులేసిందామె

అతని చేతులామె ప్రతిఘటనను లెక్కచెయ్యకుండా జార్జెట్ చీర కుచ్చెళ్ళను పట్టుకుని వెనక్కి లాగాయి ఎర్రగా కందిన మొహాన్ని చేతుల్లోకి తీసుకుని ఆమె కళ్ళను పెదవులతో కాసేపు మూసి ఉంచాడు శ్రీధర్


అమ్మబాబోయ్ ! మిక్సి కాలిపోకుండ ఉండేందుకై నేను రుబ్బడాన్ని నిమిషనిమిషానికి నిలిపివేస్తుంటే నా వంట వంటల తరగతులు రోజంతా పట్టవచ్చు అదృష్టం కొద్దీ నేను జాన్సన్ వెరామిక్స్‌ను ఏకధాటిగ ఒక గంటసేపు నిర్భయంగ ఉపయోగించగలను.



శ్రీమతి సంగీతా ఖన్నా
సంగీతానికేతన్
(కుకరీ & హాండ్‌క్రాఫ్ట్స్ సెంటర్)
1/2,లాంగ్‌ఫోర్డ్ రోడ్
బెంగుళూరు-560 025



ఆటోమేటిక్ కట్అవుట్ రిలే
మోటార్ కాలిపోకుండా
అతిగా వేడెక్కకుండా
జాగ్రత్త వహిస్తుంది



Parade/BE/8718

JOHNSON
వెరిమిక్స్

జాన్సన్ వెరిమిక్స్/ జాన్సన్ వెరిమిక్స్ మార్క్ III శక్తివంతమైన 450 వాట్ల నిమిషానికి 18,000 పరిభ్రమణాలస్థాయిగల మోటరు కలిగి 60 నిమిషాల పాటు ఏకధాటిగ పని చేయడానికి వీలు కల్పిస్తుంది హెచ్చు వేడిమి కలుగకుండ నివారణకై సురక్షితమైన నాలుగురకాల శీతలీకరణ వ్యవస్థ కలిగినది.

Blumac Electricals India

JOHNSON
వెరిమిక్స్ మార్క్ III

జాన్సన్ వెరిమిక్స్/ జాన్సన్ వెరిమిక్స్ మార్క్ III ఆటోమాటిక్ కట్ అవుట్ రిలే వల్ల మిక్సర్ గ్రైండర్ సురక్షితమైనది. పైగా చూడముచ్చటైనది కూడ

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదార్లు :
Mahavir Combines కాంచన జంగ కాంప్లెక్స్ కింగ్ కోఠీ హైదరాబాదు 500 001
అన్ని ప్రముఖ షాపులలోను లభించును

**కొత్త శీర్షిక**

# నాకు నచ్చిన సన్నివేశం

ప్రముఖ రచయిత్రి శ్రీమతి ఆదూరి సావిత్రి రాసిన 'డి ఎస్ పి విజయ్' సీరియల్‌ని ఆసక్తితో చదువుతున్న పాఠకులందరూ ఈ శీర్షికలో పాల్గొనవచ్చును ఈ సీరియల్ నవలలో తమకి బాగా నచ్చిన సన్నివేశాన్ని గురించి వివరిస్తూ 250 అక్షరాలకి మించకుండా రాసి ఫొటోతో సహా పంపవచ్చును వాటిలో ప్రచురణ యోగ్యంగా ఉన్న వాటిని వారం వారం ఈ సీరియల్ పేజీలలో వేస్తాము ప్రచురణకి అర్హంగా లేని వాటిని తిప్పి పంపగోరేవారు తమ రచనలతో పాటు తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా కల కవరు జతపరచి పంపాలి వ్రాత ప్రతి మీద రాసిన వారి పేరు, పూర్తి చిరునామా ఉండాలి

ఈ సీరియల్ ముగిసేలోగా ప్రచురింపబడిన రచనలలో ఉత్తమమైనవిగా తాము ఎంపిక చేసిన మూడింటిని ఫొటోలతో సహా ఈ సీరియల్ పుస్తక రూపంలో ముద్రించేటప్పుడు అందులో వేయటం జరుగుతుందని, ఆ ముగ్గురు పాఠకులకీ ఆ నవల ప్రతిని తమ అభినందనలతో అందజేయగలమని రచయిత్రి తెలియచేస్తున్నారు

ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచిన పాఠకులు తమ రచనలని 'నాకు నచ్చిన సన్నివేశం' శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ – 520003 అనే చిరునామాకి పంపవచ్చును

–సం

# డి. ఎస్. పి. విజయ్

మన పెళ్లయిం తర్వాత ఈ విషయం తలుచుకుంటే చాలు స్తబ్ధత అనే పదం మన దరిదాపుల క్కూడా రాకుండా పోతుంది

ప్లీజ్ సౌందర్యా! నేను మాత్రం పరాయి వాళ్ల నడుగుతున్నానా? నా భార్యని ఒక్క నెల రోజుల ముందే అడ్వాన్స్ అడుగుతున్నాను అంతేగా నేను నీ శ్రీదర్‌ని కాదూ?

కోపమొచ్చిందా?

కోపం కాదు

పెళ్లయిపోయిం తరవాత అందరు భార్యా భర్తల్లాగే మనం కూడా క్యాజువల్‌గా కలవటమేనా? కొత్తదనం ఏం వద్దా? నువ్వే చెప్పు సౌందర్యా మన భావాలు కూడా మరీ ఇంత బూజు పట్టినట్లుంటే ఎలా? లాలనగా బ్రతిమాలుతున్నాడు శ్రీదర్ ఆమెనలాగే నిలబెట్టి

అతని మనసు నొప్పిస్తే బావుండదేమో అతను తన కాబోయే భర్త ఇందులో తప్పేముంది? ఇది తను తీర్చకపోతే నువ్వే ఆ థ్రిల్ నుంచి నన్ను దూరం చేశావు అంటూ పెళ్లయ్యాక గుర్తొచ్చినప్పుడల్లా సాదిస్తూ ఉంటాడేమో ఆ అసంతృప్తినే మనసులో పెట్టుకుంటాడేమో తను మరీ మొండికేస్తే బాగోదు అతనికి కోపం కూడా రావచ్చు అది దేనికైనా దారి తియ్యొచ్చు

తెలివి తక్కువగా ఆలోచించి అతన్ని పోగొట్టుకోటం మూర్ఖత్వం

అతనంతట అతనే పెళ్లి పట్ల ఉత్సాహం చూపిస్తున్నాడు వాళ్ల అక్క ఎల్జీరియాలో ఉందిట నెల రోజుల తరవాత వస్తుందట అతనికున్నది ఆమె ఒక్కతేట తల్లిదండ్రులు లేరుట ముందే వచ్చేసి మీ వాళ్ల దగ్గర డబ్బా కొట్టటమెందుకు? అక్క రాగానే ఇద్దరం వచ్చి అన్నీ మాట్లాడుకుని వెంటనే మ్యారేజ్ చేసుకుంటే సరిపోతుంది అన్నాడు శ్రీదర్

నీ పెళ్లి నీ ఇష్టం నాకేం అభ్యంతరం లేదు అంటూ వాళ్లక్క రాసిన ఉత్తరం కూడా చూపించాడు

ఇంకా తను అనుమానిస్తే అతను దాన్ని అవమానంగా భావించొచ్చు

సౌందర్యా

అతని పిలుపుతో ఉలిక్కిపడిందామె

రేపు ఉదయం మామూలుగానే ఆఫీస్‌కని చెప్పి ఇంట్లో నుంచి బయల్దేరి అప్సరా హోటల్ ముందు నిలబడు నేనొచ్చి పికప్ చేసుకుంటాను సాయంత్రం వరకూ సరదాగా గడపుదాం తిరిగి ఆఫీసు వదిలే వేళకు నిన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను అన్నాడు శ్రీదర్

రేపేనా! భయంగా అన్నదామె

రేపే వెడదాం సౌందర్యా నేనింక ఆగలేను నా మీద ఇంకా నమ్మకం కుదరటం లేదా నీకు? ఏం చేసి నమ్మించను నిన్ను? పోనీ మా అక్క రాకముందే మనం పెళ్లి చేసుకుందామని నువ్వంటే నీ యిష్టం అలాగే చేసుకుందాం నేను తనకేదో సర్ది చెపుతాను

ఒద్దులెండి ఆవిడ ఒచ్చాకే చేసుకోవచ్చు

మరి రేపొస్తున్నావుగా?

వస్తాన్లెండి

థాంక్యూ! మాట తప్పవు గదూ? రేపు నువ్వు రాకుండా టోకరా ఇచ్చావంటే నిజంగా చచ్చిపోతాను నేను ఆ నిరాశ భరించలేక

తప్పకుండా వస్తాను అన్నది సౌందర్య

*          *          *          *          *          *

ఆ రాత్రంతా ఆమె నిద్రపోలేదు అతని పెదవుల స్పర్శ తాలూకు మత్తు తపీ అలాగే ఉన్నాయింకా ఇంకా అతను తనని బ్రతిమాలుతున్నట్లే ఉంది

సౌందర్యా రావూ!? పెళ్లికి ముందే ఆ థ్రిల్ నేను పొందేలా చెయ్యవూ!? ప్లీజ్

ఆమె పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి రేపటి గురించిన టెన్షన్‌తో ఆమెకా రాత్రంతా జాగారమే అయింది తెల్లారి తీరికగా తయారయి తొమ్మిదింటికి ఇంట్లోంచి బయటపడింది సౌందర్య

తలంటు పోసుకున్న జుట్టు గాలికి తేలికగాఎగిరి మొహంమీద పడుతోందామెకు కొద్దిగా ఎర్రబారిన పెద్ద పెద్ద కళ్లు తెల్లని మొహానికి అదో రకమయిన కొత్తదనంతో కూడిన ఆకర్షణను కలిగిస్తున్నాయి ముక్కుకున్న మిరియం ముక్కుపుడక ఆమె కదిలినప్పుడల్లా నాచురల్‌గా ప్రకాశిస్తోంది

మస్టర్డ్‌కలర్ జార్జెట్ చీర మాచింగ్ బ్లౌజు ఆమె ఒంటికి అందంగా నప్పాయి

గొప్పగా అలంకరించుకోకపోయినా గొప్పగానే వెలిగి పోతోందామె

ఆమె మనసులో వున్న ఉద్వేగం మొహంలో ఎగ్గు సిగ్గుగా ప్రతిఫలిస్తోంది

ఆమెను అంత దూరం నుంచే చూసిన శ్రీదర్ పెదవుల మీద తృప్తితో కూడిన చిరునవ్వు కదలాడింది

డోర్ తెరచి ఆమె నాహ్వానించాడు కారు అతనే డ్రైవ్ చేస్తున్నాడు

చెపితే అతిశయోక్తి అనుకుంటావని భయమేస్తోంది గానీ సౌందర్యా ఎంత చక్కగా ఉన్నావో తెలుసా?! నెమ్మదిగా అన్నాడు శ్రీదర్

మీరు మీరు కూడా బావున్నారు ఈ రోజు ప్రత్యేకంగా ఉన్నారు అన్నది సౌందర్య

ఈ రోజు ప్రత్యేకమయిన రోజు గదా మనకి! ఈ రోజు డేట్ డైరీలో నోట్

వాళ్ళ అనురాగం ఇంకా మనసులు దాటి పెదవుల మీదకు రాలేదు

*　　*　　*　　*　　*　　*

పొద్దుగూకి తాను పోలేరమ్మ గుడికి రానని భయమని సౌందర్య గొడవ పెట్టటంతో ప్రోగ్రాం మార్చి భువనేశ్వరీదేవి ఆలయానికి తీసుకెళ్లాడు శ్రీదర్

విరబూసిన పూలతోట చుట్టూరా వున్న ఆలయమది గుడి ముందు చలవరాళ్ళు పరిచిన విశాలమైన ఆవరణలో కూర్చుని బజన చేస్తున్నారు ఆడవాళ్ళు వాళ్ళని దాటుకుని ఆలయంలోకెళ్ళి కానుకలిచ్చి ప్రసాదం తీసుకుని ఆ ఆడవాళ్ళు కనపడకుండా గుడి వెనక వేపెళ్ళి తోటలో కూర్చున్నారు సౌందర్య శ్రీదర్ లేత పసుపు రంగులో తెలుపు రంగులో సుకుమారంగా ఉన్న చంద్రకాంత పూలను ఒడిలో పోసుకుని వాటితో జడ అల్లుతున్న సౌందర్యను రెప్ప వాల్చకుండా చూస్తున్నాడు శ్రీదర్

కొద్దిగా తొలిగిన పైట నుండి అలవోకగా కనుపిస్తున్న ఆమె ఒంపుల్ని చూస్తూ నిగ్రహించుకోలేక అవస్థ పడుతున్నాడతను

మగాడికి కఠినమైన శిక్ష ఏమిటో తెలుసా? అన్నాడతను

ఏమిటి? అన్నదామె

అందమైన ప్రియురాలు ఎదురుగా తన అందాన్నంతా కుప్పబోసుకున్నట్టు కూచుని ఉంటే కనీసం చేత్తోనైనా తాకటానికి వీల్లేని పరిస్థితిలో ఉంటమే మగాడికి పెద్ద శిక్ష ఇప్పుడు చూడు నిన్ను తాకాలనుంది దగ్గరకు తీసుకోవాలనుంది కోరుకున్న చోట ముద్దాడాలని ఉంది కానీ చుట్టూరా జనం మనల్ని కనిపెడుతూ వుండే అనేక జతల కళ్ళు

పోలేరమ్మ గుడికి వెడదామంటే విన్నావా?

అర్ధరాతి అంకమ్మ శివాలన్నట్టు ఈ టైంలో ఎవరన్నా అక్కడికెడతారా?

వెళ్ళరు గనకే మనమెడతాం

తలుచుకోటానికూడా బయంగా ఉంది నాకు

ఇంత పర్సనాలిటీ గల హీరోను పక్కనుండగా నువ్వలా బయం బయమనటం నాకు షేమ్‌గా ఉంది

ముద్దు పెట్టుకోటాకూడా ఆహ్లాదకరమయిన వాతావరణం కావాలి ఆ మాట అనేశాక సిగ్గుపడిందామె

నిజంగా!? అయితే అలాంటి వాతావరణం నేనే కల్పించుకుంటాను అప్పుడు నీకభ్యంతర ముండదుగా?

తను అల్లిన దండ రెండు కొసలూ దగ్గరకు చేర్చి మెలిక వేస్తూ మాట్లాడలేదామె

ఎవరికా మాల? అన్నాడు శ్రీదర్ నవ్వుతూ

మీ మెళ్లో వెయ్యనా? అల్లరిగా అడిగింది సౌందర్య.

నాకు ఆ మాలయితే వద్దు

మరింకేం మాల కావాలేం?

పూలకన్నా మెత్తగా ఉన్న నీ రెండు చేతుల్నీ దగ్గరకు చేర్చగా ఏర్పడ్డ మాలవెయ్యి నా మెళ్లో

వెడదామండీ ఏడు దాటుతోంది

మాట మార్చటంలో మాత్రం నీ తరువాతే ఎవరయినా".

సౌందర్యా

ఊ!

నేనొకటి అడగనా?

అడగండి

మళ్ళీ కాదనకూడదు

నా దగ్గరున్నదయితే ఇస్తాను అంతేగానీ జానపద చిత్రాల్లోలాగా గంధర్వ లోకానికెళ్ళి గంధర్వ మాల తీసుకురా దేవ పారిజాతం పట్రా అని అడిగితే నేనెక్కడ తెచ్చేది?

పారిజాతం తెచ్చే డ్యూటీ మగాళ్లది కదా

ఒద్దులెండి మీరు ఆ డ్యూటీ చెయ్యొద్దు నన్ను చెయ్యమని వేధించొద్దు".

అగ్రీడ్ మరి అడిగేస్తున్నాను

ఊ!

ఒక ముద్దివ్వు

ఇంకా నయం

నీ దగ్గర చాలా ఉన్నాయి గదా లేనివి నేనేం అడిగాను?

ఉంటే మాత్రం? సమయం సందర్భం అక్కర్లేదా?

సమయం సందర్భం సరిగ్గా ఉంటే ఇస్తావా?

చెప్పు

ఊ! ఇహ లేవండీ వెడదాం అంటూ లేచి నిలబడిందామె

ఉన్నట్టుండి ఒక్కసారిగా కరెంటు పోయింది

ఆమె నడుం చుట్టూ చెయ్యేసి చటుక్కున దగ్గరగా లాక్కుని ఒంగి ఆమె పెదవుల్ని తన పెదవుల్తో అదిమాడు శ్రీదర్ ఆ కదలికకామె తలలో ఉన్న జాజులు అతని మీద జలజల రాలాయి

లైట్లు వెలిగాయి

చూశావా? సమయం సందర్భం ఎలా కలిసొచ్చిందో? కొంటెగా అన్నాడతను

గొప్పేలెండి అంటూ అతని షర్టు వేపు చూసింది సౌందర్య

అతని భుజం మీదొకటి జేబు దగ్గరొకటి నిలిచి ఉన్నాయి జాజిపూలు గడిచిన అనుభూతి చిహ్నాలుగా వాటిని తీసి జేబులో వేసుకున్నాడతను

ఆమెకింకా మత్తుగానే ఉంది

సౌందర్యా నా రూంకోసారి రావూ? ప్లీజ్!


రూమేమిటి? మీది బంగళా కదా?

అక్కడ వాచ్‌మన్ వాళ్ళంతా ఉంటారు గదా! మనల్ని ఎవరూ పట్టించుకోని నిశ్చలమైన ప్రదేశంలో అద్భుతమయిన రూం ఒకటి తీసి ఉంచాను సౌందర్యా ఇలా కక్కుర్తిగా ఎన్నాళ్ళు?

ఒక నెల రోజుల తరువాత ఎలాగా శాశ్వతంగా నాదానివి కాబోతున్నావు

పెళ్ళి కాకముందే నీతో ఆ అనుభవాన్ని పొందాననే థ్రిల్ నాకు దక్కనియ్యవా సౌందర్యా?

ఇలా గంటా అరగంటా కాకుండా హాయిగా స్వేచ్ఛగా కొన్ని గంటలపాటు ఏకాంతంగా గడిపితే ఎంత బావుంటుంది?!



# సీరియల్

# డి.ఎస్.పి. విజయ్

## ఆమారి సావిత్రి



(గత సంచిక తరువాయి)

ఎమ్. డి రూంలో నుంచి చిరునవ్వుతో బయట కొచ్చిన సౌందర్యని అనేక జతల కళ్ళు కుతూహలంగా అనుమానంగా చూశాయి శ్రీధర్‌ని తలుచుకుని ఈర్ష్య పడ్డాయి

ఏమన్నాడు? అనబోయి ఆమెకు కాస్త వెనకగా తన ఛాంబర్‌లో నుంచి బయట కొచ్చిన ఎమ్ డి ని చూసి టక్కున నోళ్ళు మూసుకున్న వాళ్ళందర్నీ గమనించి నవ్వాపుకుంటూ టకటకా టైప్ చెయ్యటం ప్రారంభించింది సౌందర్య

అలా మొదలైన సౌందర్యా శ్రీధర్‌ల పరిచయం ఒక టైపిస్ట్‌కీ ఒక ఎమ్ డి కి ఉండాల్సిన పరిధిల్లో ఆగిపోలేదు దాని గురించి పట్టించుకోనంత ముందుకు సాగింది

ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా ఎవరి ఏడుపుకు వాళ్ళ నొదిలేసి, ప్రతి సాయంత్రం ఎమ్ డి కారులో నే దర్జాగా ఇంటి కెళ్ళిపోయేది సౌందర్య

'వాడు దాన్ని నట్టేట్లో ముంచి చేతులు దులుపు కుంటాడు అప్పుడు దీని బతుకు కుక్క కన్నా హీనమవుతుంది అంటూ ఎప్పుడెప్పు డలా జరుగుతుందా అని కసిగా ఎదురు చూస్తున్నారు ఆఫీస్‌లో ఆమె సహోద్యోగులు

క్రమంగా సౌందర్యా శ్రీధర్‌ల మధ్య పరిచయం స్నేహంగా మారి స్నేహం బాగా పటిష్ఠమయి అనురాగంగా రూపు దాల్చింది

అతని అలవాట్లు అభిరుచులు ప్రవర్తన ఆమెకు చాలా నచ్చాయి

ఏ కోణంలో నుంచి చూసినా సౌందర్య మహా అద్భుతంగా కనిపిస్తోంది శ్రీధర్‌కి

మనం ఈ రోజు అల్లూరు పోలేరమ్మ గుడి కెడదాం!' అన్నాడు శ్రీదర్

నా కలాంటి క్షుద్ర దేవత లంటే భయం అన్నది సౌందర్య

మనం గుడి చూడటానికి కాదుగా వెళ్ళేది

మరి? దేన్ని చూడ్డాని కెడుతున్నాం?

నిన్ను'

నన్ను మీరిక్కడ చూడ్డం లేదా?

ఎవరైనా ఏమయినా అనుకుంటారేమోనని బయపడుతూ జంకుగా చూస్తున్నా'నిక్కడ అక్కడయితే ఊరికి కాస్త దూరంగా అట్నే జన సంచారం లేని చోటు గనక ఫ్రీగా చూడొచ్చుని

ఏం అక్కర్లేదు లెండి

జరిగిన కథ – 10 : విజయ్ రహస్యంగా రంగారావు గడిలోకి వెళ్ళి భూగృహం లోంచి నానీని విడిపిస్తాడు ఒక బిలం గుండా బైట పడి మురికి కాలువలో అతికష్టం మీద ఈది చెంచుల గూడెం చేరతాడు విజయ్ నానీలు మరణించారని రంగారావు అనుకుంటాడు నానీతో విజయ్‌కి గాఢమైన అనుబంధం ఏర్పడుతుంది ఇంద్రాపూర్ పరిసరాల్లో దొంగల బెడదను ప్రజా సమావేశంతో పరిష్కరిస్తాడు విజయ్ విజయ్‌కి సమాచారం అందించే సరితను దండగులు ఎత్తుకుపోతారు నానీ విజయ్ సంబంధం పట్ల అనుమానాలు వ్యాపిస్తుంటాయి

ఆ మాట నేను గదా అనాల్సింది?

మీరు అనరు గనక నేనంటున్నాను

ఇది అన్యాయం నిన్ను చూసే అధికారం నాకుంది బలవంతాన నువ్వు నా హక్కుని కాలరాస్తానంటే నేను చూస్తూ ఊరుకోను కావాలంటే నువ్వు నన్ను చూడ్డం మానెయ్యి

అదెలా? మీరు నన్ను చూస్తుంటే నేనేం చెయ్యను?'

అక్కడ తుమ్మ చెట్లున్నాయి

ఉంటే?

వాటిల్లో పొద్దు గ్రుంకటం అనే దృశ్యాన్ని చూడు,

తను అతని మొహానికీ ఆ దృశ్యానికీ కలిపి చేసిన కంపారిజన్ గుర్తు రాగానే నవ్వొచ్చిం దామెకు

వస్తావు గదూ?

మీ మాటకు యస్ అనటమే గానీ 'నో' అనటం చేతగావటం లేదు

థాంక్యూ! ఎప్పటికీ ఇదే మాట మీద నిలబడాలి మరి

అలాగే

సాయంత్రం కారు మీ సందు చివర మామూలుగానే ఆపి ఉంచుతాను వచ్చేస్తావుగా?

అలాగే! కానీ ఏడింటికల్లా తిరిగి నేను ఇంటి దగ్గరుండాలి'

ఈ ఒప్పందం రద్దు చేసుకుందాం సౌందర్యా నాకిదేం బావుండలేదు కాలానికి కరువొచ్చినట్లు మరీ ఒక్క గంట మాత్రమే కేటాయిస్తాననటం ఘోరం నువ్వొచ్చేదే ఆరు గంటలకి ఏడింటికల్లా ఇంట్లో ఉండాలంటావు

గంట ఏం సరిపోతుందని? ఒకరినొకరం తనివితీరా చూసుకోటానికే చాలదు

ఎంతసేపు చూసుకుంటే తనివి తీరుతుంది?

కనీసం నాలుగు గంటల సేపయితే ఓ మాదిరిగా అడ్జస్ట్ చేసుకోవచ్చు

తల్లిదండ్రుల చాటు పిల్లను నేను ఆరు నుంచి పదిదాకా మీతో ఊరేగితే మావాళ్ళు నన్ను ఇంట్లో నుంచి గెంటేస్తారు

మరీ మంచిది అప్పుడెంచక్కా నా చాటుకొచ్చెయ్యొచ్చు ఇరవై నాలుగ్గంటలూ ఒకరినొకరం అంటి పెట్టుకు నుండొచ్చు

వాళ్ళ చేత గెంటించుకుని మీ చాటుకు రావటం కన్నా ముందుగానే వాళ్ళ చెవిన ఓ మాట వేసి అప్పుడు మీరు నన్ను తెచ్చేసుకుంటే

అలాగే ఒక్క నెల రోజులు గడువివ్వు నేనే వచ్చి మీ వాళ్ళనొప్పించి ఝామ్మని పెళ్ళి చేసుకుంటాను

నిజంగా?! సౌందర్య మొహం మిలమిలా మెరిసింది

నిజం ఈ ఎమ్ డి శ్రీధర్ నిఘంటువులో మాట తప్పటం అనే పదానికే చోటు లేదు అన్నాడు శ్రీధర్ సిన్సియర్‌గా

థాంక్యూ బాస్! తల ఒంచి చిలిపిగా అన్నది సౌందర్య


ఇది ఆఫీసయి పోయింది గానీ లేకపోతేనా

లేకపోతే?

ఆ తలనలాగే గుండెల కానించుకొని ముద్దులు దొంతర్లుగా పేర్చేవాడిని

ఆమె ముఖం ఎర్రబడింది

సంస్కారాలు అనగా అలవాట్లు అనే ఇంకో అర్థం కూడా ఉంది వీటినే పూర్వజన్మ సంస్కారాలు అనీ, పూర్వం జన్మ వాసనలు అనీ కూడా అంటారు, పూర్వ జన్మలలో మనం నేర్చుకున్న ఈ అలవాట్లు మంచి వైతే మంచి ఫలితాలను, చెడ్డవైతే చెడుఫలితాలను మనచే అవి అనుభవింప జేస్తూంటాయి ఉదాహరణకు – ఒకొక్క బాలుడు తన చిన్నతనంలోనే గొప్పగా గానకచేరీలు చేయడమో, లేక ఏ గణిత శాస్త్రంలోనో అద్భుత పాండిత్యాన్ని ప్రదర్శించడమో జరిగినప్పుడు అట్టి ఆదర్శబాలుణ్ణి చూసి, అది వాడి పూర్వజన్మ సంస్కారం అని మెచ్చు కుంటాం ఇక ఇంకో బాలుడు తన చిన్నతనంలో ఏ హింసా ప్రవృత్తినో ఏలోభ ప్రవృత్తినో తరచుగా కనబరుస్తున్నప్పుడు అట్టి బాలుణ్ణి చూసిమనం పూర్వ జన్మవాసనలు ఊరికే పోతాయా ? అనుకొంటాం ఇట్లే – ఒక పండిత సభలో ఉన్న బాలపండితుణ్ణి చూసి మనం ఈయన గొప్ప సంస్కారి అంటాం అంటే అతడు తన పూర్వజన్మలో సంపాదించిన వేదశాస్త్ర విజ్ఞానాది సంస్కారాలు తరవాత జన్మలో కూడా సంక్రమించి అవి బాల్యంలోనే అతణ్ణి పండితునిగా చేశాయన్న మాట కనుక మానవ జీవితాలకు సుఖశాంతి గౌరవ కీర్తులను కలుగ జేసేవి పూర్వ జన్మలో సంపాదించిన మంచి అలవాట్లు అనీ, అపకీర్తి, అశాంతి దుఃఖాది కష్టనష్టాలను కలిగించేవి పూర్వజన్మ కృత





దురభ్యాసాలనీ మనం తెలుసుకోవాలి ఈ చెడు అలవాట్ల దుష్ప్రభావం సోకిన మానవులు, కామ, క్రోధ, లోభ మోహ, మద, మాత్సర్యాలనే అరిషడ్వర్గానికి అధీనులై దుష్ప్రవర్తనతో క్రమంగా దేశ ద్రోహులుగా తయారౌతారు ఆ కారణంగా అట్టి వారు ప్రతి నిత్యమూ దుర్భర కష్ట నష్టాదులకు గురి ఔతూంటారు

ఇట్లు మానవ జాతికే పరమ శత్రువులైన కామ క్రోధాది దోషాలను తొలగించి మానవులలో విశుద్ధతను పవిత్రతను ఏర్పరచడం ద్వారా వారిలో 'దైవీసంపద' (చూ భగవద్గీతలో దైవాసుర సంపద్విభాగయోగం)ను ప్రవేశపెట్టి వారిని ఆదర్శపౌరులుగా తయారు చేయగలిగినవి ఉపనయనాది శాస్త్రీయ సంస్కారాలు మాత్రమే అని తేలింది వీర మిత్రోదయం అనే ధర్మ శాస్త్ర గ్రంథం కూడా ఈ సంస్కార శబ్దానికి నిర్వచనం చేస్తూ పైది విషయాలనే ఇలా విశదం చేసింది

ఆత్మ శరీరాంతర నిష్ఠః విహిత క్రియాజన్యః
అతిశయ విశేషః సంస్కారః

అనగా మానవులలో ఉన్న సర్వ విధ దోషాలను మొదట పోగొట్టి వారిలో క్రొత్తగా మనో విశుద్ధత భావ పవిత్రత వంటి విన్యూత్న శక్తులను ఏ శాస్త్రీయ ప్రక్రియలు ప్రవేశ పెట్ట గలుగు తాయో అట్టి శాస్త్రీయ విశేష ప్రక్రియలే సంస్కారాలు అనిపించు కుంటాయి

(ఇంకా ఉంది)



క్రొత్త శీర్షిక ప్రారంభం

# మన సంస్కారాలు విశేషాలు

## –ఖండవల్లి సూర్యనారాయణ శాస్త్రి

"సంస్కారాలు అనగా జాతకర్మ ఉపనయనం వివాహం వంటివి ఇవి మానవులకు సంస్కారమును అనగా సద్భావన సత్ప్రవర్తన సచ్ఛీలాదులను కలిగించే శాస్త్రీయ ప్రక్రియలు ఇట్టి సంస్కార క్రియలను ఆచరించటం చేతనే బాలబాలికల దేహేంద్రియ మనో బుద్ధులలో దాగి ఉన్న ఉత్తమ శక్తులు క్రమంగా పైకి వికసిస్తాయి ఇట్లు ఆ క్రియలు వారిని అచిరకాలంలో భావి భారత పౌరులుగాను ఉదార భావనా భాసితులు గాను తీర్చి దిద్దుతాయి సంస్కార శబ్దవ్యుత్పత్త్యర్థం కూడా ఈ విషయాన్నే విశదం చేస్తుంది

సంస్క్రియంతే ఏ భిరితి సంస్కారాః

సంస్కారాలు అనే శాస్త్రీయ క్రియలు బాలబాలికలలో అంతవరకూ ఉన్న దోషాలను దుష్టశక్తులను దూరం చేసి అంతకు ముందు వారిలో లేని క్రొత్త గుణాలను శక్తులను ప్రవేశపెట్టి తద్వారా వారి నవి సంస్కరిస్తాయి అనగా బాగు పరుస్తాయి కనుక సంస్కారాలు అనే పేరు ఆ శాస్త్రీయ క్రియలకు చక్కగా సమన్వయించి సార్థకమయింది


ఇంక ఈ సంస్కారాలనేవి అంతకు ముందు ఉపయోగంలో లేని రత్నధాన్యాది వస్తువులను కూడా బాగుపరచి వాటిని మానవుల నిత్య జీవితంలో ఎలా ఉపయోగం లోనికి తెస్తున్నాయో ఇక తెలుసుకుందాం

లోకంలో ధాన్యం అనేవి ధాన్యదశలో ఉన్నంత వరకు అవి మనకు ఆహారంగా ఉపయోగించడానికి గాను వాటికి కొన్ని సంస్కారాలు అనగా బాగు సేతలు అంటే వరి ధాన్యం కోసకొట్టి ఎగరబెట్టి మిల్లులో బియ్యం చేసి వండటం వంటి సంస్కారాలు తప్పక చెయ్యాలి అప్పుడే ఆ ధాన్యం బియ్యంగామారి ఆహారంగా మనకు ఉపయోగిస్తాయి ఇట్లే రత్నాలు బంగారం వంటి వస్తువులు కూడా స్త్రీ పురుషులకు నగలుగా ఉపయోగించాలంటే వాటికి మొదట గనులలో అంటిన మట్టి మలినాదులను కొన్ని ఏసిడ్స్ తో కడిగి పోగొట్టి, తరివిడి పెట్టడం వంటి కొన్ని శాస్త్రీయ క్రియలు అనగా బాగు సేతలు చేసిన పిమ్మటే అవి క్రమంగా స్త్రీల ఆభరణాలుగా తయారై అవి మహారాజుల మకుటాలను కూడా అలంకరించే అవకాశం ఏర్పడుతుంది అలా ఆభరణాలుగా తయారైన పిమ్మట గాని ఆ రత్నాలు, మణులు లోకానికి ఉపయోగించవు కదా! ఇదే విధంగా మానవులు పుట్టిన వేళయొక్క గ్రహస్థితినీ వారి పూర్వజన్మ కర్మల పుణ్య పాపాల ప్రభావాలను బట్టి వారు పుట్టినప్పుడే సాధారణంగా కొన్ని రకాల బాలారిష్టాది దోషాలు వారికి సంక్రమిస్తాయి ఆ దోషాలు అలాగే ఉన్నంత కాలం వారి సహజ శక్తులను అవి వికసించనియ్యవు ఆ కారణంగా అట్టి వారు నిరుత్సాహంతో ఏపనీ చెయ్యలేకుండా




మన సంస్కారాలు – విశేషాలు రచయిత శ్రీ ఖండవల్లి సూర్యనారాయణ శాస్త్రి గారు వేదపండితులు సాహితీ వేత్త వీరు కాళిదాసు జగన్నాథ పండితరాయలు పోతనలపై విమర్శనాత్మక రచనలనేకం తెలుగు సంస్కృత భాషలలో చేసారు అనేక సాహిత్య సంస్థలలో సభ్యులుగా ఉన్న వారు సంస్కృత భాష హైందవ సంస్కృతీ ధర్మాల వ్యాప్తికి అంకితమైనారు శ్రీ శాస్త్రి గారు తూ గో జిల్లాలోని ముంగండలో 1914 ఆనంద ఉగాది నాడు ఒక సంప్రదాయ కుటుంబంలో జన్మించారు వీరి తండ్రి శ్రీ రామమూర్తి గారు కర్మిష్ఠ కులపతి వారివద్ద సంస్కృతం అభ్యసించడానికి మైసూరు వంటి సుదూర ప్రాంతాల నుంచి శిష్యులు వస్తూ ఉండేవారు

శ్రీ శాస్త్రిగారు తెలుగులో కాళిదాస వ్యాసపీఠము భక్త పోతన– మహా భాగవత రచన సంస్కృతంలో కాళిదాస కావ్య సౌరభం పండితరాజ జగన్నాథ మహాకవి గ్రంథాలు రచించారు అమరవాణి ప్రసంగాల ద్వారా ఆకాశవాణి శ్రోతలకు సుపరిచితులు ఎన్నో సాహితీ సంస్థలు వీరిని సత్కరించారు ముంగండలోని శ్రీ జగన్నాథ పండిత రాజ పీఠం అధ్యక్షులుగా ఉన్నారు




ఉంటారు అట్టి వారి జీవితాలను లోకోప కారంగా తయారు చెయడానికి వారికి జాత కర్మ వంటి శాస్త్రీయ సంస్కారాలు తప్పని సరిగా చేయవలసి ఉంది ఈ సంస్కారాలు యథావిధిగా అనగా శాస్త్రోక్తంగా ఆచరించటం చేత అంతకు ముందు బాలుర మనో బుద్ధీంద్రియాలను అంతఃకరణమును అంటి పెట్టు కున్న అరిష్టాలు కామక్రోధ లోభ మోహాదులు అనే దోషాలు తొలగి పోయి వాటిస్థానే క్రొత్తగా వారిలో విశుద్ధత పవిత్రత జాగరూకత మనోనైర్మల్యం వంటి అనేక శక్తులు ఏర్పడతాయి ఈ విధంగా మానవులలోను వస్తువులలోను మొదట ఉన్న దోషాలను మలినాలను పోగొట్టి క్రొత్త శక్తులను పుట్టించడం ద్వారా వారిని లోకోప కారకంగా తీర్చి దిద్దగల జాత కర్మాది శాస్త్రీయ క్రియా విశేషాలే సంస్కారములు అని చెప్ప బడుచున్నాయి




పూర్తి వివరాలకై మీకు దగ్గరలోని న్యూ ఇండియా కార్యాలయానికి విచ్చేయండి లేదా ఏజెంటును కలవండి.

**న్యూ ఇండియా ఎష్యురెన్స్**

(జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ)

నష్టాలలో మీకు నమ్మకమైన ఆధారం — భీమా !

నిష్ఠూరం కన్నా ఆదినిష్ఠూరం మేలన్నారు అవసరమైతే కాళ్ళ మీద పడి బ్రతిమలాడుకుందాం రండి అంటూ భర్తకి ధైర్యం చెప్పింది

ఉభయులు విడిదికి వెళ్ళారు అందరూ జంపఖానా మీద పడి నిద్రపోతున్నారు దారి చేసుకుని వియ్యపురాలి వద్దకు వెళ్ళాడునిరంజనం గారు

ఆయన్ని చూడగానే లేచి కూర్చుంది వర్ధనమ్మ గారు భర్తను లేపింది మాకు తెల్సు! అన్నయ్యా గారు మాటమీద నిలబడే మనిషి అని నవ్వుతూ అన్నదామె

కొద్దిక్షణాలు తటపటాయించేడు నిజమేనమ్మా! ఇంతవరకూ మాట మీద నిలబడే లాక్కువచ్చాను ఈసారీ కాస్త ఆటంకాలు ఏర్పడ్డాయి అందుకే క్షమార్పణలు చెప్పుకుందామని - బ్రతిమలాడుకుందామని వచ్చాను అన్నాడు

చాలు చాలు ఇంతకీ అసలు విషయం చెప్పండి కరుకుగా అడిగింది వర్ధనమ్మ

విషయం ఏవిటంటే ఇస్తానన్నాయన వూరినుంచీ రాలేదు కొంచెం అర్థం చేసుకుని నన్ను గట్టెక్కించండి అందాకా నోటు రాసిస్తాను వుంచండి జాలిగా అడిగారాయన

నోటు ఎందుకండి - తగుల బెట్టనా కఠినంగా అన్నాడు విశ్వనాదం గారు

నిరంజనం గారికి చెళ్ళున కొరడాతో చరిచినట్లైంది తన మాట తనకే అప్ప చెప్పారు ఆరోజున కట్నం డబ్బులో నాల్గు వేల రూపాయలు తగ్గినందుకు నోటు రాసిస్తానన్నందుకు - తను ఇదేమాట అన్నాడు

వీల్లేదు! కట్నండబ్బు చేతిలో పడందే ఈ పెళ్ళి జరగదు ఖరాఖండిగా చెప్పింది వర్ధనమ్మ

అలా కాదు వదినగారు! కొంచెం పెద్ద మనసుతో ఆలోచించండి ఇప్పుడు మీరు కాదని వెడితే పిల్ల బ్రతుకు ఏమవుతుంది మా తప్పుని క్షమించండి ఆ రోజున అలాగ ప్రవర్తించటం మా తప్పు మీ కాళ్ళు పట్టుకుంటాము మా పిల్ల బ్రతుకు అన్యాయం చేయవద్దు మేము మీ బాకీ తీర్చేంత వరకూ మా పిల్లని మీ పని పిల్లగానే చూడండి అంతేగాని - పెళ్ళి ఆపి- దాని గొంతు కోసి - నూరేళ్ళ జీవితాన్ని బలిచేయకండి! ఏడుస్తూ వర్ధనమ్మ చేతులు పట్టుకుంది భ్రమరాంబగారు

వర్ధనమ్మ భ్రమరాంబగారి చేతుల్ని విదిలించింది అందరూ లేచి వింత తిలకిస్తున్నారు

విశ్వనాదంగారి చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని బ్రతిమలాడేరు నిరంజనంగారు బావగారు అర్థిస్తున్నాను పెద్ద మనసుతో ఆలోచించండి మీరు చేసే ఈ మేలుకి జీవితాంతం కృతజ్ఞుడిగా పడి వుంటాను బోరుమని ఏడ్చేడు ఆయన

మీవూరికి మావూరెంత దూరమో- మావూరికి మీవూరు అంతేదూరం నిరంజనంగారు ఆరోజున కేవలం నాల్గువేల రూపాయలకి ఎంత అల్లరి చేశావో - అప్రతిష్టపాలు చేశావో- గుర్తు తెచ్చుకో! ఆ రోజున మేము అనుభవించిన బాధ -



మాతా! మహిషాసురమర్దని
(చిత్రం వెల్లటూరి పూర్ణానంద శర్మ)

## 'దేవీ వందనం'

మహిషుని వధియించి
మదంబుని అణచావు
మహిషాసుర మర్దనివై
మదిలోన నిలిచావు

శుంభ నిశుంభుల నణచి
శాంతంబు సృష్టించావు
శాంభవివై సృష్టికే
సౌందర్యలహరి వైనావు

దుష్ట శిక్షణాకరి శిష్ట రక్షణాకరి
శ్రీకరి శుభకరి శంకరి ప్రియకరి
అభయంకరీ వందనం
అష్ట ఐశ్వర్య ప్రదాయినీ అభివందనం

దేవీ! నవరాత్రి వైభవ మోహినీ
విజయదశమి విశ్వ జగన్మాత
విజయ మహేశ్వరీ వందనం
శ్రీ శక్తి స్వరూపిణీ అభివందనం!

- లక్కరాజు ప్రఫుల్ల చంద్ర

## మార్పు

మా గుండెల్లో రగిలిన రంపపు కోత ఈ రోజు నువ్వు అనుభవించవల్సిందే మేము పడిన క్షోభ నీవూ పడవలసిందే ఆవేశంగా అన్నాడు విశ్వనాధంగారు

నిజమే - ఆ రోజు తప్పుచేశాను మిమ్మల్ని క్షోభ పెట్టాను ఎందుకో తెల్సా మరో పిల్ల కన్నెచెర విడిపించటానికి అంతేగాని స్వార్థంతో కాదు కొడుకునమ్ముకుని - అల్లుడ్ని కొనుక్కున్నాను నన్ను - నా పరిస్థితిని అర్థం చేసుకోండి మగపెళ్ళి వారమనే అహంకారంతో చేయలేదాపని నా బాధ్యత నన్ను అలా ప్రేరేపించింది అయినా నాది తప్పేనని వొప్పుకుంటున్నాను మీరేశిక్ష విధించినా భరిస్తాను నేను నా పిల్లకి మాత్రం అన్యాయం చేయకండి ఏడ్చాడు నిరంజనంగారు

అప్పటిదాక మౌనంగా వున్న పెళ్ళికొడుకు శ్రీదరం అన్నాడు మావయ్యగారు! బాధపడకండి! ఈ పెళ్ళి జరుగుతుంది నేను చేసుకుంటాను నాకు కట్నం డబ్బుతో నిమిత్తంలేదు నాకు కావలసినదల్లా మీ అమ్మాయి ఈ దేశంలో చాలామంది ప్రస్తుత పరిస్థితి ఇలానే వుంది కట్నాల మండలాన్ని అందుకోలేక తగిన ఆర్థిక స్తోమత లేక కొడుకు నమ్మి అల్లుడ్ని కొంటున్నారు ఎందుకు' ముఖ్యంగా మా యువతరంలో మార్పు రాకపోవటం కారణం అందుకే ఈ క్షణంలో నేనొక నిర్ణయానికి వచ్చాను నానుంచే మార్పును ప్రారంభిస్తాను మా యువతలో మార్పుకి నేనే మొదటి వాడినవుతాను శ్రీకారం చుడతాను పదండి నిశ్చింతగా వెళ్ళి కావలసిన ఏర్పాట్లు చూడండి అన్నాడు కృతనిశ్చయంతో అనునయంగా నిరంజనంగారితో

నీళ్ళు నిండిన కళ్ళతో ఆప్యాయంగా చూశాడు శ్రీదరం వంక నిరంజనంగారు

అమ్మా! నాన్నా!' పెద్దలుగా వచ్చి ఆశీర్వదించి మీ గౌరవం నిలబెట్టుకోండి మీరు కాదన్నా బ్రతిమిలాడినా విదిలించినా నా నిర్ణయం మారదు

అయితే మా శవాలే చూస్తావు రోషంగా అంది వర్ధనమ్మ

చిన్నగా మందహాసం చేశాడు శ్రీదరం మంచిది! నేను ముందే చెప్పాను నా నిర్ణయంలో మార్పు వుండదని వయసు వుడిగినవాళ్ళు మీరు రేపో మాపో రాలిపోక తప్పదు మేమా వయసుకు చిన్నవాళ్ళం మరికొంతకాలం బతికేవాళ్ళం మాకు ముందు ముందు ఎంతో జీవితం వుంది రేపో మాపో రాలిపోయే మీ కోసం మా బ్రతుకుల్ని నాశనం చేసుకోలేం కల్సి నూరేళ్ల జీవితం సాగించాల్సిన మేము మీ ధన దాహంకి అధికార ఉన్మత్తతకి తల వంచం ఈ వృద్ధాప్యంలో మా నీడన సేద తీర్చుకోవాలంటే చివరి క్షణాల్లో ప్రశాంతంగా హాయిగా కాలం వెళ్ళబుచ్చుకోవాలంటే మీరు రాజీపడవలసింది రేపు మేమయినా అంతే మా పిల్లల నిర్ణయాలకి తల ఒగ్గుతాం కొత్త నీటికి పాతనీరు తల వంచవలసిందె తప్పదు ఇదే ఇక నుంచీ లోకం తీరు మీ ఇష్టం ఆపైన పెళ్ళి పందిరికేసి నడిచేడు శ్రీధరం ఎంతో హాయిగా సంతోషంగా

వెళుతున్న కొడుకు వంక పాలిపోయిన ముఖంతో చూస్తున్న వర్ధనమ్మని కుదిపి తప్పదు యువతరంలో మార్పు వచ్చింది వాళ్ళ ననుసరించవలసిన వాళ్ళం మనం! పద బయలుదేరదీశాడామె విశ్వనాదంగారు □

ఒక పరిరమ్మని చెప్పారు అంది చేతిలోని తమలపాకుల ట్రేని బల్లమీద వుంచి

రమ్మంటారు – ఇప్పుడు వాళ్ళది అవకాశం

అవకాశాల సంగతి ఎలా వున్నా – వెళ్ళిరావటం మన విధాయకం అందామె ఒయ్యిగా ఆమెకి అసలు విషయం తెలియదు

విధాయకమే! అసలైన అర్ధమే చేతికి అందలేదు వాళ్ళు కబురు చేసింది అందుకే అసహనంగా అన్నారాయన

మరిప్పుడెలా అందామె భయంగా


అదే అర్ధంగాక చస్తున్నాను తల కొట్టుకున్నా రాయన

అందుకే ముందు చెప్పాను మీకు ఈ కుందమార్పిడి వద్దండి అని విన్నారా? వేరే ఏదన్నా బయట సంబంధం చూడమని చెప్పాను. బైట వాళ్ళైతే ఎలాగోలా కాళ్ళన్నా పట్టుకునే వాళ్ళం ఇప్పుడు వీళ్ళు వింటారా మనమాట పెద్దాడి పెళ్ళికి మనం చేసిన అల్లరి, వీళ్ళు చెయ్యరు ఇప్పుడు? ఆరోజున అవకాశం వుంది గదాఅని ఏడిపిస్తారి ఇప్పుడు పీటల మీద పెళ్ళి ఆగిపోతే ఎంత అభాసుపాలు అవుతాము అసలు ఈ జన్మలో ఇక దానికి పెళ్ళి అవుతుందా? భ్రమరాంబగారి కళ్ళనుండి జలజలా నీళ్ళు రాలాయి ఆమె కంఠంలో పెళ్ళి ఆగిపోతుందేమోనన్న బెంగ ధ్వనించింది

అనండే! అనండి! అందరికీ లోకువ నేనేకద నాదే తప్పు అంతేగా మీ అందరి అభిప్రాయం ఆ రోజున అలా చేస్తేగాని పెద్ద పిల్లని ఓ ఇంటిదాన్ని చెయ్యలేక పోయాము అర్ధం చేసుకోవటం పోయి– నిందించటం ఎక్కువైంది అంతా నా ఖర్మ బాధగా నొసలు ముడివేస్తూ అన్నారాయన

కొద్దిసేపు ఇద్దరి మధ్య మౌనం తాండవించింది

నిందలు అనిగాదు! మనలో మనం తర్కించు కోటం గాదు! ముందు వెళ్ళి వాళ్ళకి నచ్చచెప్పండి ఎలాగోలా ఒద్దున పడే మార్గం చూడండి అంత్య



# మార్పు.

జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం

చీకటి పడింది

వీధి దీపాలు వెలిగాయి!!

నిరంజన శాస్త్రిగారిల్లు – సందడిగా – పిల్లల కేరింతలతో కళకళలాడుతున్నది

ఆయన మాత్రం గదిలో ట్రంకు పెట్టె దగ్గిర కూర్చుని – పంచెల్నీ – చీరెలని తిక్క పెడుతున్నాడు ఎవరెవరికి ఏంవేవి పెట్టాలో మనసులోనే నిర్ణయించుకుని – తీసి విడిగా పెట్టుకుంటున్నాడు ఆయన వెనకగా అలికిడైంది తలతిప్పి చూశాడు చేతులు కట్టుకుని భయంగా చూస్తున్న కొడుకు మురళి కన్పించేడు

'వెళ్ళి వచ్చావా' గంభీరంగా అడిగేడాయన

తలవూపి వెళ్ళాను ఇంకా చౌదరిగారు రాలేదట దారిలో వాళ్ళ పాలేరు కనబడి చెప్పాడు అన్నాడు మురళి బయంగా

మురళికి తండ్రి అంటే ఎనలేని బయం ఎదురుపడి అసలు మాట్లాడటం ఎరుగడు తండ్రి ఏంవంటాడో నన్న బెంగపడుతున్న మురళి – వాళ్ళింటికి వెళ్ళి కనుక్కోకబోయావా? ఇంట్లో ఏంవన్నా చెప్పారే మోనన్న తండ్రి సాత్విక మాటలకి తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు ఆశ్చర్యమూ వేసింది అసలు ఆయన నోటి నుంచీ రావల్సిన మాటలు – ఏం ఇంటిదాకా వెళ్ళి రాలేక పోయావా? అంత బద్ధకంగా వున్నదా? కండలు కరుగుతాయన్న బయమా అంటూ రంకెలు వేయాల్సింది అంత వేగంగా వుంటుంది ఆయన మాట

అదీ కనుక్కున్నాను ఇంట్లో వాళ్ళకీ ఏంవీ చెప్పలేదట అసలు ఎప్పుడు వస్తారో కూడా తెలియదట అన్నాడు కూడదీసుకుని మురళి

నిరంజన శాస్త్రిగారు చిన్నగా నవ్వేరు బయం లేదులే చౌదరిగారు మాటతప్పే మనిషి కాదు పైగా మనమంటే చాలా అభిమానం ఏదో ఇబ్బంది వచ్చి రావటం ఆలస్యం చేసి వుంటాడు లాస్ట్ బస్‌కి ఖాయంగా వస్తాడు ఇంకా చాలా సేపు టైముందిగదా! మనం బయపడాల్సిన పనిలేదు ఈ లోపు పెళ్ళి వార్కి ఏమి కావాలో చూస్తూ వుండు అంటూ మురళిని హెచ్చరించి సాగనంపేరు తిరిగి తనపనిలో నిమగ్నమైనారాయన

నిరంజన శాస్త్రి గారు అవూళ్లో పురోహితుడు ఛంద శాసనుడు ఇంట్లో ఆయన మాటకి ఎవరూ ఎదురాడరు అంత బయం ఆయనంటి వున్నంతలో లోటు లేకుండా సంసారం వెళ్ళదీస్తున్నారు చాలా ముక్కు సూటి మనిషని అయన్ని గౌరవిస్తారు అవూళ్లో వాళ్ళు చివరికూతురు పెళ్ళి చేస్తున్నాడాయన పెళ్ళి వారికి ఇవ్వ వలసిన కట్నంకి గాను చౌదరిగారిని అప్పు అడిగేడు చౌదరిగారు ఇస్తానని గట్టిగా చెప్పాడు కానీ ఏదో పనిమీద పట్నం వెళ్ళాడాయన ఇంకా తిరిగిరాలేదాయన పెళ్ళివారు మాత్రం వచ్చి విడిదిలో దిగారు

* * * * *

రాత్రి ఎనిమిది గంటలవేళ–

పెళ్ళివారు భోజనాలకి తరలి వచ్చేరు తెల్లవారు ఝాము ముహూర్తం కావటంతో ముందుగా వాళ్ళు రావటంతో– మూడు పూటలభోజనాలు తప్పలేదాయనికి ఇల్లంతా హడావిడిగా వుంది వడ్డనలు చేస్తున్నారు

భ్రమరాంబగారు భర్త దగ్గరగావచ్చింది పమిట చెంగుకి చేతులు తుడుచుకుంటూ– వాళ్ళ వాళ్ళందరూ వచ్చేరు వియ్యంకుడు –వియ్యపు రాలు మాత్రం రాలేదు మీరు వెళ్ళి పిలిచిరండి చెప్పిందామె వాళ్ళు రాక పోవడానికి కారణం బోధపడిందాయనకి మురళిని పిలిచి చౌదరి గారింటికి మరోసారి వెళ్ళిరమ్మంటూ పురమాయించి – తను విడిదికి బయలు దేరాడు వియ్యపురాలిని, వియ్యంకుడ్ని పిలిచి రావటానికి

నిరంజనంగారు వెళ్ళేటప్పటికి వియ్యంకుడు– వియ్యపురాలు – అయన్ని చూసి ముభావంగా తలతిప్పుకున్నారు వాళ్ళ ముభావానికి కారణం ఆయనకి తెలియంది కాదు

భోజనాలకి రండి బావగారు కాలాతీత మవుతోంది మరీ పొద్దు పోతే అరగదాయె తెల్లవార్లు మెలుకువతో వుండాల్సిన వాళ్ళు రండి అంటూ గుంబనగా ఆహ్వానించేడు

భోజనాల దేంవుంది అన్నయ్యగారు! మాకు పెద్దగా ఆకళ్ళు కూడా లేవు ముందుగా మనం అనుకున్న ప్రకారం కానిస్తే బాగుంటుంది అంది వియ్యపురాలు వర్ధనమ్మ సూటిగా

దాని దేంవుంది చెల్లమ్మా అలాగే ఇప్పుడు కాకపోతే మరో గంటలోనైనా ఇస్తాను మాట మాటేకదా ఇస్తానన్నాయన వూరు వెళ్ళాడు అబ్బాయిని కబురంపించేను రాగానే ఇస్తాను నేను, మాటకి కట్టుబడే మనిషిని మీకు తెలియనిదేం వుంది నాగురించి నేను చెప్పుకోవటం స్వకుచ మర్ధన యవుతుంది అన్నాడు ఎంతో ధీమాగా

ఆయనకి లోపల భయంగానే వుంది చౌదరిగారు రాకపోవటం ఒక కారణమైతే – మరో కారణం వర్ధనమ్మ కూతురి పెళ్ళికి తను చేసిన గలాటా

తొమ్మిది గంటలు దాటుతోంది ఒక ముద్ద ఎంగిలిపడి లేచారంటే కొంచెం సేపు విశ్రాంతి తీసుకోవచ్చు రండి బయలుదేరండి తొందర చేశాడాయన

ఇక లేవక తప్పలేదు వాళ్ళకి పైగా వియ్యంకుడు కూతుర్ని ఆ ఇంటి కోడలిని చేశారు రేపు బవిష్యత్తులో పిల్లని దెప్పుతారేమోనని బయలుదేరారు

భోజనాలకి వాళ్ళకి ప్రత్యేకంగా వడ్డన చేయించి – మురళి రాకకోసం ఎదురు చూస్తూ అసహనంగా గదిలో పచార్లు చేస్తున్నాడాయన

మురళి వచ్చేడు

ఆయన రాలేదు కానీ టెలిగ్రాం వచ్చిందట మరో వారంరోజుల్లో తిరిగి వస్తానని ఏదో అర్జంటు పనిబడిందని, కంగారు పడవద్దని ఇంటికి టెలిగ్రాం ఇచ్చేడట చావుకబురు చల్లగా చెప్పాడు మురళి

నిరంజన శాస్త్రిగారు వణికి పోయారు శరీరం ఒక్కసారిగా చల్లబడ్డట్లనిపించింది మెదడు మొద్దు బారి పోయింది ఇప్పుడేవి చెయ్యాలో అర్ధంగాలేదాయనకి

తను చౌదరిగారి మీద ఎంతో ఆశపెట్టుకున్నాడు తన ఆశనిరాశైంది మరో మార్గమేదీ తట్టలేదు ఈ పరిస్థితిలో తనేం చేయాలి? తర్వాత ఇస్తానంటే పెళ్ళివారు ఒప్పుకుంటారా? పొరపాటున కూడా ఒప్పుకోరు తన పరువు బజారు పాలె తనని ఎన్నివిధాల అనాలో – అవమానపర్చాలో –అన్ని విధాల తనని చిత్రహింసలు చేస్తారు గతంలో తన మీద వున్న కక్షనంతా ఇప్పుడు తీర్చుకుంటారు


నిరంజనంగార్కి బయమేసింది అసలు వాళ్ళకి ఈ విషయం ఎలా తెలియబర్చాలో ఎలా ఒప్పించాలో అర్ధంగాలేదాయనకి

అరగంట క్రితం తనెంతో దీమాగా చెప్పి వచ్చేడు గంటలో సర్దుతానని విశ్వనాదం నోరు మెదపక పోవచ్చుగాని– వర్ధనమ్మ మాత్రం వూర్కోదు నానాయాగీ చేస్తుంది పెళ్ళి పీటల మీద నుంచీ కొడుకుని తీసుకుని వెళ్ళి పోతుంది కూడా అంతటి ఘటికురాలామె మరి తనిప్పుడు ఏంవిచెయ్యాలి? ఎలా? ఎలా? అసహనంగా నుదురు రుద్దుకున్నాడాయన

తండ్రి పడుతున్న మధన చూసి – అన్నయ్యని పిల్చుకు వస్తానని వెళ్ళాడు మురళి

మురళి వెళ్ళిన దిక్కుకేసి చూస్తూ విషాదంగా నవ్వుకున్నాడాయన తనలో తానే గొణుక్కున్నట్లుగా అనుకున్నాడు వాడివల్ల ఏంవవుతుంది వాడివల్ల ఏంవీకాదు వాడు కూడా తన మీద కక్షగట్టాడు ఆరోజున వాడి పెళ్ళిలో తను చేసిన గొడవ వాడి మధ్య – తనమధ్య అంతులేని దూరం పెంచింది అందుకే వాడు నామ తహః వచ్చేడు వంటరిగా – భార్యని తీసుకురాకుండా? అసలు వీడు తీసుకువచ్చేదేంవిటి? ఆ అమ్మాయే రానని వుంటుంది తన మీద ఆమెకి పీకలదాక కోపం – ద్వేషం అందుకే రాలేదు"

భ్రమరాంబగారు గదిలోకి వచ్చింది వాళ్ళ బోజనాలు అయినాయి విడిదికి వెళ్ళారు మిమ్మల్ని



# శతచిత్ర నటి సుమలత సమాధానాలు!

ఎం సుబ్బారాయుడు ద్రాక్షారామ

ప్ర శివునికిమల్లే మనకూ మూడు కళ్ళు ఉంటే?

జ అప్పుడు కళ్ళజోడుకు అదనంగా మరో అద్దం తగిలించుకోవలసి ఉండేది

దాసు మహోబలరావు, విశాఖ - 2

ప్ర సుమలతగారూ! జీవితమంటే చావు పుట్టుకలేనా?

జ కాదు, ఆ చావు పుట్టుకల మధ్య ఉన్న ఇంటర్వెల్

గురవప్పశెట్టి, తాడిపత్రి

ప్ర మీ నటన అంటే నాకెంతో ఇష్టం మీరు నటించిన ప్రతి చిత్రాన్నీ విడిగా చూస్తుంటాను వీటిని బట్టి చూస్తే పూర్వజన్మలో నేను మీ సోదరుడినేమో అనిపిస్తుంది ఏమంటారు?

జ ఏం? ఈ జన్మలో మాత్రం కాదా?

ర్యాలి ఉమాపతి, ఖమ్మం

ప్ర సుమలతగారూ! ఆలోచన యనెడి వారధికి ఆనకట్ట ఏమిటి?

జ తృప్తి

కె రాజేశ్వరి, కనిగిరి

ప్ర సిస్టర్! దేవుని ఊరేగింపు వస్తే సమీపంగా ఒక్క స్టూడెంటైనా కనిపించడు గాని ఒక్క సినిమా తార వస్తే చాలు ఎంతో మంది గుమికూడుతారు ఎంచేత?

జ దేవుడు ఆటో గ్రాఫ్‌లు ఇవ్వడుగా!

కడలి దీనదయాళు, మడకశిర

ప్ర భగ్న ప్రేమికుడు జీవితాంతం వ్యాకులతతో క్రుంగి కృశించి పోవలసిందేనా?

జ జీవితం ఒక మహాసముద్రం లాంటిది అందులో భగ్నప్రేమ ఒక నీటి బొట్టు మాత్రమే

నిష్టల రామశాస్త్రి, పర్లాకిమిడి

ప్ర నల్లకోడి తెల్లగుడ్డు పెడుతుంది ఎంత విచిత్రం!

జ మీ పేరును బట్టి చూస్తే, మీరు బ్రాహ్మలనిపిస్తోంది మీరు కోడి గుడ్డు ఊసెత్తడం ఎంత విచిత్రం!

పి శ్రీకంఠయ్య, హోసూరు

ప్ర సినిమా తారలకు తమ సోపులు అందమిస్తాయని కొన్ని కంపెనీల వారు ప్రకటన లిస్తుంటారు మరి హీరోలకు ఏ సోపులు అందమిస్తాయి?

జ షేవింగ్ సోపులు!

కె నవనీతరాజు, బరంపురం

ప సుమలతాజీ! కత్తి పోటా? కలము పోటా?

జ కలమే పోటని విజ్ఞుల అభిప్రాయం అది వమ్మని గూండాలు నిరూపిస్తుంటారు

వల్లూరి ప్రతాపరావు, రాయచోటి

ప్ర ఏదైనా ఒక చిత్రాన్ని బాగా విమర్శించిన వారినే అదే చిత్రమునకు దర్శకునిగా నియమించిన ఆ చిత్రము ఎట్లుండును?

జ మరికొందరి విమర్శలకు గురి అవుతుంది

సి. వరదరాజులు, రాజంపేట

ప్ర : సినిమాలు చూడడం వల్ల కొందరు పేదవాళ్ళ కొంపలు గుల్లలవుతున్నాయి. అటువంటప్పుడు సినిమాలను ప్రభుత్వం ఎందుకు నిషేధించ కూడదు?

జ : పెళ్ళిళ్ళ వల్ల కూడా కొన్ని పేద కొంపలు గుల్లలవుతున్నాయి. మరి, పెళ్ళిళ్ళను కూడా నిషేధించాలంటారేమో మీరు!

ఎం. పి. జ్యోతి, కంకిపాడు

ప్ర : జీవితంలో ప్రతి స్త్రీకి ఉన్న ధర్మం ఏమిటి? తన స్వార్థమా భర్త సేవయా?

జ భర్త సేవే ఆమె స్వార్థం

వి శకుంతలారెడ్డి, మడకశిర

ప్ర ఆలస్యం అమృతం విషం నిదానమే ప్రదానం ఏది పాటించడం మంచిది?

జ ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం

బెండు దనకోటి బొల్లారాం

ప్ర పితృవాక్య పరిపాలకుడై మాతృహంతకుడైన పరశురాముడు గొప్పా లేక పితృవాక్య ధిక్కరియై శ్రీమన్నారాయణుని చూడగల్గిన ప్రహ్లాదుడు గొప్పా?

జ పరశురాముడే ఎంచేతంటే, ఆ తర్వాత తన తల్లిని బ్రతికించుకో గలిగాడు కాని ప్రహ్లాదుడు తన తండ్రి చావును తప్పించలేకపోయాడు అవునంటారా? □

గమనిక

ఈ వారం ఉత్తమ ప్రశ్నగా ఏదీ ఎంపికకాలేదు —సం

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక


## సుమలత సమాధానాలు

ప్రశ్న

పంపినవారి పేరు

పూర్తి చిరునామా

# తారల బొమ్మల కొలువు







## కృష్ణతో కె వి వి సత్యనారాయణ చిత్రం

ఓ విచిత్రమైన రౌడీ పరిస్థితుల ప్రభావంతో మంచి రౌడీగా మారే ఎన్నో మలుపులు గల కథ విజయదశమినాడు పూజ అక్టోబర్ 9–20 నవంబర్ 11–20 డిసెంబర్ 1–10 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు కె వి వి సత్యనారాయణ ఈయన శ్యామినీ క్రియేషన్స్ పతాకంలో నిర్మించే చిత్రంలో కృష్ణ రాధ శారద మోహన్‌బాబు గొల్లపూడి మారుతీరావు నూతన్ ప్రసాద్ వై విజయ ఆదిగాగల వారు పాల్గొంటారు పరుచూరి సోదరుల రచన రాజ్– కోటి సంగీతం రఘు నృత్యాలు కె నాగేశ్వరరావు నిర్వహణతో ఎస్ ఎస్ రవిచంద్ర దర్శకుడు

## రమేష్ సామ్రాట్ త్వరలో

కృష్ణ సమర్పణలో ఆయన పుత్రుడు రమేష్ పరిచయం గావింపబడే పద్మాలయా స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పై చిత్రం అతి త్వరలో విడుదలవుతుంది ఊటీ మైసూర్ బెంగుళూరు హార్సిలీ హిల్స్ హైదరాబాద్ మద్రాసు ప్రాంతాలలో షూటింగ్ జరిపాం రీరికార్డింగ్ బొంబాయిలో జరిగింది కొన్ని ప్రింట్‌లను 70 ఎం ఎం లోకి కూడా బ్లో అప్ చేస్తున్నాం అన్నారు జి హనుమంతరావు ఈయన బాకీ ఎత్తున నిర్మించిన పై చిత్రంలో రమేష్ సరసన హిందీ అందాల తార సోనమ్ నాయిక శారద రంగనాథ్ నూతన్‌ప్రసాద్ రాజేష్ పద్మనాభం మొదా కృష్ణవేణి ఇతర పాత్రదారులు– పరుచూరి సోదరుల సంభాషణలు బప్పీలహరి సంగీతం వి ఎస్ ఆర్ స్వామి ఛాయ సలీం- రఘు నృత్యాలు బి చలం శిల్పం రాజు సాహసాలు కోటగిరి గోపాలరావు కూర్పు జి ఆదిశేషగిరిరావు నిర్మాణ సారథ్యంతో వి మధుసూదనరావు దర్శకుడు

## శోభన్‌బాబు కోడి రామకృష్ణలతో కందేపి సత్యనారాయణ చిత్రం

డిసెంబర్‌లో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు కోడి రామకృష్ణ ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో రాఘవేంద్ర ఎన్ క్రియేషన్స్ అధినేత కందేపి సత్యనారాయణ నిర్మించే 4వ చిత్రంలో శోభన్‌బాబు రాధ సత్యనారాయణ గొల్లపూడి మారుతీరావు రాజా రాళ్ళపల్లి వై విజయ అన్నపూర్ణ పాత్రధారులు గణేష్‌పాత్రో మాటలు రాజ్-కోటి సంగీతం సురేష్ ఛాయ కళాధర్ శిల్పం జనార్దనరెడ్డి– రామ నుజం సహకార దర్శకత్వం గాడి సత్యం– వేణు ప్రొడక్షన్ కె సత్యం కూర్పు నిర్వహిస్తున్నారు □

1 రమ్యకృష్ణ
2 జీవిత
3 జీవిత తాంబూలం తీసుకుంటున్న చెల్లెలు

ఫొటోలు: ఈశ్వర్

## శోబన్‌తో ఎస్ ఆర్ పిలిమ్స్ చిత్రం

తొలి షెడ్యూల్ ఆగస్ట్ 31 నుంచి ఎక్షం రోజులపాటు జరిగింది నవంబర్‌లో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు రేలంగి నరసింహారావు. ఎలిమ్స్ సంసారం చిత్రంలో శోబన్‌బాబు శారద, జయప్రద రాజేంద్రప్రసాద్ రజని రాజ్యలక్ష్మి, గొల్లపూడి మారుతీరావు సుధాకర్ హరిప్రసాద్, ప్రసాద్‌బాబు సాక్షి రంగారావు ఎంలక్ష్మి వగైరా, నటవరం సత్యానంద్ సంబాషణలకర్త రాజ్-కోటి స్వరకల్పనలో ఆత్రేయ జొన్నవిత్తుల గీతాలు రాశారు శరత్ చాయ కె పెద రామలింగేశ్వరరావు శిల్పం శీను నృత్యాలు కె రామసూరి సంయుక్త దర్శకత్వం ఎన్ వెంకటేశ్వరరావు ప్రొడక్షన్ డి. వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు

## యు వి సూర్యనారాయణబాబు చిత్రాలు

జయవిజయ మూవీస్ పతాకంతో తయారయ్యే మాయల మరాఠీ సాంఘిక చిత్రానికి పి. చంద్రశేఖర రెడి దర్శకుడు రమేష్‌తో సెప్టెంబర్‌లో సెట్స్‌కు వెళుతుంది

అక్టోబర్‌లో ప్రారంభమై మూడు షెడ్యూల్స్‌తో డిసెంబర్‌లో ముగిసే పద్మావతి ఎలిమ్స్ 1వ చిత్రంలో రమేష్ సరసన రజని నాయిక ఎ. కోదండరామి రెడ్డి దర్శకుడు.

శ్రీదేవి, మిథున్ చక్రవర్తి నాయికా నాయకులుగా జనవరిలో సెట్స్‌కు వెళ్లే హిందీ చిత్రానికి కె. బాపయ్య దర్శకుడు.



"కాంచన సీత"లో రఘువరన్, జయసుధ

